# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 22 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 12


## గురజాడ అప్పారావుకి ఘన నివాళులు

**తెలుగుజాతికి వెలుగు దారి చూపిన దార్శనికుడు గురజాడ ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**




**అనంతపురం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రచయిత, సంఘ సంస్కర్త, సాహితీకారుడు, అభ్యుదయ కవి గురజాడ అప్పారావు

మిగతా 2లో

# పట్టు ఉత్పత్తిలో మన దేశం అగ్రగామిగా మార్చేందుకు కృషి చేద్దాం

**రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు తెలుసుకుంటాం.. ✦ రైతులకు నూతన టెక్నాలజీ పట్ల అవగాహన కల్పిస్తాం ✦ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




*దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృత స్థాయిలో పెంచి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా మార్చేందుకు కృషి చేస్తామని కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.కర్ణాటకలోని బెంగళూరులో గల గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో శనివారం కేంద్ర పట్టుమండలి (సెంట్రల్ సిల్క్ బోర్డు) 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ ముగింపు వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పట్టు రైతులు, రీలర్స్, వీవర్స్, రీలింగ్ యూనిట్స్ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సబ్సిడీ రుణాలను అందజేయాలని కేంద్ర జౌళి శాఖామంత్రి సెక్రెటరీ రచనా షాని కోరారు.*



**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్ ప్రతినిధి :** రైతులు ఏర్పాటు చేసుకుంటున్న మల్బరీ షెడ్ ల నిర్మాణానికి రుణాలు 4 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడమే కాక సబ్సిడీ కూడా అందించాలన్నారు. పట్టుగూళ్ల ధరలు స్థిరంగా లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, కనుక రైతులకు ఇన్సెంటివ్ అందించాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అందించిన 50 రూపాయల ఇన్సెంటివ్ ని 150 రూపాయలకు పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో 50 రూపాయల ఇన్సెంటివ్ ని కూడా గత వైసిపి ప్రభుత్వం రద్దుచేసి పట్టు రైతులను మోసం చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో



పెండింగ్ ఉన్న ఇన్సెంటివ్ బకాయిలను కూడా రైతులకు చెల్లిం చాలని కోరారు.శ్రీ సత్యసాయి జిల్లాలో దీనస్థితిలో ఉన్న హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ ను కొత్తగా నిర్మించాల న్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోరిన మేరకు మొదటి దశలో 8 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని, రెండవ దశలో మార్కెట్ నిర్మించేందుకోసం 12 కోట్ల రూపాయలను మంజూరు చేసి పూర్తి స్థాయిలో పట్టుగూళ్ల మార్కెట్ ను ఆధునీకరించాలన్నారు. మొదటి దశలో 8 కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల కేంద్ర జౌళి శాఖ మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలియజేశారు. సిల్క్ బోర్డ్ మెంబర్గా తనను

మిగతా 2లో

# పోరాటాల బిడ్డ మంత్రి సవితకు ఘన స్వాగతం



✦ రాష్ట్రాన్ని 100 రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కూటమి ప్రభుత్వందే
✦ బాధ్యతాయుతంగా ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
✦ కమీషన్ల కోసమే వైసీపీ నేతలు టీటీడీ లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు
✦ రూ 1 కోటి 72 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజచేసినమంత్రి సవిత

వంద రోజుల కూటమి ప్రభుత్వం అటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ నీఅభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మపేర్కొన్నారు . శనివారం సోమందేపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా ఆమె సుడిగాలి పర్యటన చేపట్టారు .మొదటగుడిపల్లి గ్రామంలోనీ శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు.

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** అనంతరం సోమందేపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కు 32లక్షల నిధులతో భూమి పూజనిర్వహించారు. .అనంతరంషిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .అనంతరం గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు 1 కోటి 20 లక్షల బి టీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల

మిగతా 2లో



## అక్రమాలు అరికట్టమంటే అర్ధరాత్రి అరెస్ట్ లా...?

**దళిత ప్రజా విద్యార్థి సంఘాల ఆమరణ నిరాహార దీక్ష భగ్నం**

**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురుకుల పాఠశాలల ప్రవేశాల ప్రక్రియలు జరిగిన అవినీతి, అక్రమాలకు సంబంధించి విచారణ జరిపి బాధ్యులైన డిసిఓ మురళినీ సస్పెండ్ చేయాలనే డిమాండ్ తో దళిత ప్రజా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి కలెక్టరేట్ ఎదుట ఉన్నఆమరణనిరాహార దీక్ష శిబిరంలో ఉన్న నాయకులు ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు. మధు. డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు. మారుతి, అప్ప కమిటీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దుల చెరువు వెంకీరాము. రామాంజి వీసీకే మహాలింగ. సెండ్ మల్లప్ప. తదితర నేతలను అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులు పట్ల దళిత ప్రజా విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా ఆయన తప్పు చేయకుంటే తక్షణ విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశించాలని, అలా కాకుండా ఆందోళన కారులను అణిచివేయాలని చూస్తే ఆ అధికారి పాపంలో జిల్లా అధికారులకు వాటాలు ఉన్నట్లు తాము అనుమానించాల్సి ఉంటుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని మరోసారి ఉద్యమ ప్రణాళిక సిద్ధం చేసుకుని డిసిఓ కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారి హెచ్చరించారు.



## పట్టు ఉత్పత్తిలో మన దేశం అగ్రగామిగా మార్చేందుకు కృషి చేద్దాం

నియమించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు కృత జ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు తెలుసుకునేందుకు కోసం సిల్క్ బోర్డు కమిటీతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రైతులకు నూతన టెక్నాలజీ పట్ల అవగాహన కల్పిస్తామన్నారు.పెద్ద ఎత్తున దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని పెంచి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా ఉండేలా కృషి చేయాలని అధికారులకు ఎంపీ సూచించారు. సభలో అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాల నుంచి పట్టు రైతులు వేలాది మంది పాల్గొన్నారు.



## గురజాడ అప్పారావుకి ఘన నివాళులు

జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగుజాతికి వెలుగు దారి చూపిన దార్శనికుడు గురజాడ అప్పారావుయని పేర్కొన్నారు.ఆయన నిదురించిన చైతన్యాన్ని రగిలించిన సాహిత్య ఉద్యమకారుడని, సంఘసంస్కర్తగా ఆయన సమాజంలో మార్పు తీసుకువచ్చారన్నారు. అభ్యుదయ కవితా పితామహుడుగా గురజాడ తెలుగు భాషా సంస్కృతి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు.ఆయన ఒక దిక్సూచిగా, వెలుగుగా అందరి మదిలో నిలిచిపోయారన్నారు. తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో గురజాడ అప్పారావు ముఖ్యుడని, సాంఘిక దురాచారాలు,మూఢ విశ్వాసాలపై సాహిత్య సమరం జరిపి విజయ పతాకం ఎగరవేసిన గురజాడ ఆంధ్ర సాహిత్య చరిత్రలో సంస్కర్తగా శాశ్వత స్థానం పొందారన్నారు. వ్యవహారిక భాషా స్థాపకుడిగా నిలిచారన్నారు. మనం ఎక్కడికి వెళ్లినా మన ఊరు, జిల్లా, మన భాష గురించి మాట్లాడాలని, మన జాతి, భాష, ఊరు, జిల్లాని మనం ముందుకు తీసుకెళ్లాలన్నారు. తెలుగు భాషకు గురజాడ చేసిన సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మనందరం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, జడ్పి సిఈఓ ఓబులమ్మ, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎస్డిసి కరుణ కుమారి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పిఆర్ ఎస్ఈ కెవికెవి ప్రసాద్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, టైపిస్టులు దామోదర్ రెడ్డి, సుహాసిని, టెక్నీషియన్ ఎండి.కమల్, ఐ.అండ్.పీఆర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఓ 117ను రద్దు చేయాలి

**అనంతపురం, సెప్టెంబర్ 21,మనంన్యూస్ :** ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఎస్టియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నార్పల మండలంలో ఎస్.టి.యు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరడమైనది.అర్హత గల స్కూలు అసిస్టెన్స్ లకు లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతపురం జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇంగ్లీషు పదోన్నతులు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. పని సర్దుబాటులోని లోపాలను సరిదిద్దాలని కోరారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 12నెలలు కొనసాగించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి జి.మల్లిఖార్జున,మండలనాయకులుఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల బిడ్డ మంత్రి సవితకు ఘన స్వాగతం

మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది లిమాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమనిపేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యా%శీ%టీన్లను పునరుద్ధరించామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. కమీషన్ల కోసమే వైసీపీ నేతలు లడ్డూ నాణ్యతలో రాజీ పడ్డారనిఎద్దేవ చేశారు. టీటీడీ లడ్డు లో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారన్నారు.పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం



ఆడకూడదు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీ లో ప్రక్షాళన చేస్తున్నామని,. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి పేర్కొంటూ గత ఎన్నికల ముందు తమ అధినేత చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్న దిశలో పైనిస్తున్నామన్నారు. దీపావళి కానుకగా ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. అన్నా క్యాంటీన్లో రాష్ట్రమంత ప్రవేశపెట్టి ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. చంద్రబాబు మానస పుత్రిక పోలవరం పూర్తి చేయడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి చెరువుకు నీరు ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాల కోసం రెండు మూడు నెలలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండగా ప్రస్తుతము తమ ప్రభుత్వంలో నెలాఖరు నాటికి జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో లక్షల కోట్ల ప్రజాధనం లూటీ అయిం దన్నారు. ఎక్కడ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమ కేసులు బనాయించిన పాపాన పోలేదన్నారు.కార్యక్రమంలో హిందూపురం తెల ుగుదేశం పార్టీ నీరుగంటి చంద్రశేఖర్,మాజీ సింగిల్ విండో అధ్యక్షులుడివి ఆంజనేయులు,మండల కన్వీనర్ సిద్ద లింగప్ప,నాయకులు భాను కీర్తి,రామ కృష్ణ, సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటేశులు,మాజీ ఎంపిటిసి కిష్టప్ప, వెలిదడ కల సూరి, పెద్దఎత్తునటిడిపిఅభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఫోర్టిస్ ఆసుపత్రి ఘనత.. 38 ఏళ్ల వ్యక్తికి హిప్ రిప్లేస్ మెంట్ చికిత్స విజయవంతం

– పేషెంట్ డయాబెటిస్, అంధత్వం, రీనల్ ఫెయిల్యూర్‌తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొన్నాడు

**అనంతపురం, సెప్టెంబర్ 21, మనంన్యూస్ :** కుర్చీలోంచి కిందపడి తీవ్రంగా గాయాలపాలైన 38 ఏళ్ల అందుడికి విజయవంతంగా హిప్ రిప్లేస్మెంట్ చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు బెంగళూరు, బన్నేర్ ఘట్ట రోడ్‌లోని ఫోర్టిస్ ఆసుపత్రి వైద్యులు. సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ మోహన్ కే పుట్టస్వామి ఆధ్వర్యంలో ఈ శస్త్రచికిత్స జరిగిందని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఫోర్టిస్ ఆసుపత్రి బన్నేర్ ఘట్ట రోడ్, బెంగళూరు వైద్యబృందం తెలిపిన వివరాల ప్రకారం.. కుర్చీలోంచి కింద పడిన కారణంగా రమేష్ (పేరు మార్పు)కు హిప్, భుజం దగ్గర తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో రాకేష్‌కి రోజువారీ పనులు చేసుకోవడం చాలా ఇబ్బందిగా మారింది. అంతేగాక రోగి రెండు హిప్స్ లో తీవ్ర గాయాలైన కారణంగా కదలడానికి కూడా అతడు చాలా ఇబ్బంది పడ్డాడు. కొద్ది రోజుల పాటు అతడు ఓ సాధారణ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఫోర్టిస్ ఆసుపత్రి బన్నేర్ ఘట్ట రోడ్, బెంగళూరులో చేరాడు. అయితే వైద్యుల పర్యవేక్షణ అనంతరం రాకేష్ హిప్స్ లో తీవ్ర గాయాలయ్యాయని, ఎడమ భుజం ఫ్రాక్చర్ అయిందని తేలింది,. ఫలితంగా హిప్ రిప్లెస్ మెంట్ చేసి వైద్యులు అతడిని కాపాడారు. 12 రోజుల తర్వాత అతను డిశ్చార్జ్ అయ్యాడు. అయితే డయాబెటిస్, రీనల్ ఫెయిల్యూర్ వంటి సమస్యలూ రోగిలో ఉన్నందున హిప్ రిప్లేస్ మెంట్ చికిత్స డాక్టర్లకు క్లిష్టంగా మారింది. అయినప్పటికీ ఆర్థోపెడిక్ సర్జన్, నెఫ్రాలజిస్ట్, ఇంటెన్సివిస్ట్ మొదలైన వైద్య బృందం పర్యవేక్షణలో ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేయడం గమనార్హం. అయితే.. పేషెంట్ ను పూర్తి స్థాయిలో రికవరీ చేసేందుకు, చికిత్స చేసే క్రమంలో నొప్పి నుంచి ఉపశమనం కలిగేలా జాగ్రత్త వహిస్తూ, త్వరితగతిన కోలుకునేలా వైద్యం చేయడం డాక్టర్లు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్, డాక్టర్ మోహన్ కే పుట్టస్వామి, మాట్లాడుతూ "రోగిలో చాలా సమస్యలు ఉండడం వల్ల ఆపరేషన్ చేయడం మాకు సవాల్ గా మారింది. హిప్స్ లో రోగికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఎడమ భుజానికి కూడా తీవ్రమైన గాయం అయ్యింది. దీంతో రోగి సమస్యను నయం చేసేందుకు రెండు హిప్స్ రిప్లేస్ మెంట్ చేయాల్సి వచ్చింది. అయితే పేషెంట్ ముందుంగా స్థిరంగా ఉండేందుకు ఒక హిప్ కు ఆపరేషన్ చేశాం. వారం తర్వాత రెండో హిప్ నకు చికిత్స చేశాం. ఆపరేషన్‌లో ఎలాంటి అవాంతరాలు రాకుండా, ఆ చికిత్స కారణంగా రోగి కూడా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇలా చేశాల్సి వచ్చింది. అనంతరం అతని ఎడమ



భుజానికి చికిత్స చేశాం. కిడ్నీపై ఒత్తిడి పడకుండా వైద్యం చేశాం."ఈ సందర్భంగా ఫోర్టిస్ ఆసుపత్రి బన్నేర్ ఘట్ట రోడ్, బెంగళూరు, బిజినెస్ హెడ్, ఆకాశ్ ఓలేటి మాట్లాడుతూ.. "మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫోర్టిస్ ఆసుపత్రి నిబద్ధతతో ఉంటుంది. రాకేష్ అనే రోగికి చేసిన వైద్యం ఇందుకు ఓ ఉదాహరణ. అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించి ఈ చికిత్స చేశాం. రెండు హిప్స్ రిప్లేస్ చేయడం అనేది కష్టమైన పని. అయినప్పటికీ మా వైద్యబృందం ఈ చికిత్సను విజయవంతం చేసింది. ఈ మేరకు మా వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## రెండు వాహనాల్లో తరలిస్తున్న 400 కేజీల గో మాంసం పట్టివేత...

### 10 పశువుల తరలిస్తున్న వాహనం సీజ్

– మూడు మాంసం వాహనాలు తోపాటు నలుగురు పరారీ... నలుగురు వ్యక్తులు అరెస్టు – సీఐ బోయ శేఖర్

**గోరంట్ల, సెప్టెంబర్ 21 మనంన్యూస్** : అక్రమంగా ఇలాంటి అనుమతులు లేకుండా పశువుల మాంసం కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు.గోరంట్ల పట్టణ సమీపంలోని పులేరు రోడ్డు లోని ఒక షెడ్డులో గుట్టు చప్పుడు కాకుండా 25 ఆవులు దూడలను కోసి 400 కేజీల మాంసం నుతరలిస్తున్న రెండు వాహనాలను మరియు పది పశువుల వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు.అలాగే మూడు మాంసం తరలిస్తున్న వాహనాలతో పాటు నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు, అలాగే అల్లాబకష్,దస్తగిరి, సల్మాన్, ఫైజల్‌అనువారిని అరెస్టు చేసినట్లు తెలిపారు,అదే విధంగా పశువుల మాంసం కోసి మాంసం ను తరలించి, మిగిలిన వ్యర్థాలను పొలాలలో వేయగా పోలీసు సిబ్బందితోపాటువెటర్నరీఎడిశ్రీనివాసులుబిజెపినాయకులతోకలిసి పరిశీలించారు.అలాగేపట్టణంలోఎవరైనాసరేఆవులుదూడలనుపశువులను కలేబలాలకు తరలించిన కోసిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శేఖర్ తెలిపారు.



# త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కింద హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులలో భాగంగా మన ఇల్లు మన గౌరవం అనే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే క్యాంపెనింగ్ చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజా వేదిక కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. వికసిత్ అనంత కింద గ్రామస్థాయిలో అవగాహన



కార్యక్రమాలు నిర్వహించాలన్నారు., ప్రజా వేదిక కార్యక్రమంలో 100 రోజుల గవర్నెన్స్, ఇది మంచి ప్రభుత్వం, స్వచ్ఛత హి సేవ, సాయిల్ హెల్త్ కార్డులు, సిసిఆర్సి కార్డుల పంపిణీ, లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ, పోషణ్ మహా కార్యక్రమం అన్ని చోట్లా నిర్వహించాలని సూచించారు. హౌసింగ్ పరిధిలో పేదలకు ఇల్లు కట్టించడంపై అధికారులు 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి స్టేజీలో వార్డ్ అమినిటీ సెక్రటరీ లబ్ధిదారులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల, నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు. ఎంపీడీవోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకారం అందించాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్దిదారులతో మాట్లాడాలన్నారు. ఇళ్లతోపాటు మరుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు 2,835 ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటివరకు 1,390 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం పట్ల హౌసింగ్ పీడీని జిల్లా కలెక్టర్ అభినందించారు. మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.




పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ్ లో భాగంగా మొదలుకాని ఇళ్ల నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలన్నారు. సంబంధిత నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్‌పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎస్డిసిలు శిరీష, కరుణ కుమారి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పిఆర్ ఎస్ఈ కెవికెవి ప్రసాద్, డ్వామా పిడి విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎంఐపిపిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, హౌసింగ్‌డిఈ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డు కల్తీపై తహసీల్దార్‌కు నివేదిక...విశ్వ హిందూ పరిషత్

**కనేకల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, దోషులపై తగిన శిక్ష తీసుకోవాలని కనేకల్ మండల విశ్వ హిందు పరిషత్తు వారు మండల తహసిల్దార్ ఈ. ఫణి కుమార్ కు కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి ఆలయంలో కల్తీ నెయ్యితో లడ్డును తయారు చేస్తున్నారన్న ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్టు వారు తెలిపారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కోట్లాది భక్తులు జీర్ణించుకోలేని అంశం. దేవదేవుణ్ణి పూజించేవారు పవిత్రమైనదిగా భావించే మహా ప్రసాదం,తిరుమల లడ్డు విషయంలో ఎంతో అపచారం జరిగింది. ఈ విషయంపై దేశవ్యాప్తంగా చర్చ



జరుగుతోంది. కాబట్టి యావత్ భారత దేశ హిందువుల మహా దేవుడి ప్రసాదంలో ఇలాంటి కల్తీ నెయ్యిని వాడడం అపచారమని మండిపడ్డారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ జరిపి ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల శాఖ వారు పాల్గొన్నారు.

# తొమ్మిదవ వార్డులో జోరుగా బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** స్థానిక పట్టణం 9 వ వార్డు పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజెపి నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జి పిడి పార్థసారథి మాట్లాడుతూ నరేంద్ర మోదీ మూడవ విడత మొదటి 100 రోజుల మోదీ పాలనలో రూ.15 లక్షల కోట్ల వివిధ రకాల పెట్టుబడుల రూపంలో పథకాల రూపంలో దేశ ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు రూ. 3 లక్షల కోట్ల వ్యవసాయరంగంలో కనీస మద్దతు ధర 5 శాతం నుండి 12.7 శాతానికి పెంచడం రైతులకు పియం కిసాన్ 17 వ విడత రూ.20 వేల కోట్ల ఖాతాలకు బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సొంత ఇంటి కల సాకారం చేసే విధంగా ఇల్లు లేని నిరుపేదలకు పీఎం ఆవాస్ యోజన పథకం కింద రూ.3 కోట్ల గృహాలను మహిళలకు కేటాయించడం జరిగిందని దేశ వ్యాప్తంగా సెమి హై స్పీడ్ రైళ్లు వందే భారత్ సేవల విస్తరణ ,పంచాయతీరాజ్ లకు దేశవ్యాప్తంగా నిధులను మంజూరు చేయడం జరిగిందని నూతన గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేయడం జాతీయ రహదారుల విస్తరణ నూతన గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణమునకు ఆమోదం తెలిపి రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోనియన్‌డిఏసర్కారుకు ప్రజాసంక్షేమ కార్యక్రమలకు అన్ని విధముల సహకరిస్తూఆంధ్రరాష్ట్రఅభివృద్ధికికట్టుబడి ఉన్నామని తెలియచేసి కరపత్రాలను అందచేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బిజెపిలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వెంకటశివ సీనియర్‌నాయకులుశంకర్‌ఉదయ్,నరసింహులు,కార్తీక్ ,బాలాజీ పాల్గొన్నారు.

# డయల్ 100 సమాచారంతో మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** కుటుంబ కలహాల వల్ల ఓ వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకోవాలనుకొంది. అయితే డయాల్ 100కు సమాచారం రావడంతో వెంటనే స్పందించిన హిందూపురం టూ టౌన్ పోలీసులు ఆత్మహత్యచేసుకునిసంఘటనప్రాంతానికి హుటాహుటిన వెల్లి ఆ మహిళా ప్రాణాలు కాపాడిన వైనం హిందూపురం పట్టణంలో నెల కొంది. అనంతపురంలోని పాత ఊరు కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ కుటుంబ కలహాల వల్ల నాలుగు రోజుల క్రితం బంధువులైన హిం దూపు



రానికి రావడం జరిగింది. బంధువులు ఇంట్లో ఉన్న శాంత శనివారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ పక్క గల రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవాలని వెళ్ళి ంది. ఈవిషయం100డయల్‌కుసమాచారం రావడంతో సిఐఅబ్దుల్‌కరీంవెంటనేపోలీస్ సిబ్బందిని హుటాహుటిన ఆ ప్రాంతానికి పంపించి బాధిత మహిళ ప్రాణాలుకాపాడి పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చారు. 100డైల్‌సమాచారంతోనిండుప్రాణాలను పోలీసులుకాపాడడంపట్ల శ్రీసత్యసాయిజిల్లా ఎస్పీ వి.రత్న, టూటౌన్‌సిఐకరీం,ఎయస్‌ఐమోతిలాల్ నాయక్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీరాములను అభినందించారు.

# విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నగరంలోని టివి టవర్ ఎదురుగా ఉన్న గ్లోబల్ విద్యాసంస్థలకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విజయవాడ వరద భాదితులకు సహాయార్థంగా రు.2,లక్షల 116 చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు గ్లోబల్ యాజమాన్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం విరాళాలు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో గ్లోబల్ యాజమాన్యంతో పాటు అకడమిక్ డీన్ ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్‌నిర్మల, స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో వరద బాధితులకు పది ప్యాకెట్ల బియ్యం అందజేత



**శింగనమల సెప్టెంబర్ 21 మనంన్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో పది ప్యాకెట్ల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం శింగనమల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గరనిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో నిర్మల కుమారి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిజయవాడలో ప్రకృతి కన్నెర్ర చేసి వరదల వల్లసర్వస్వం కోల్పోయారని, వారిని ఆదుకోవడం మానవ ధర్మమని, మనవంత సహాయ సహకారాలు అందించటంసంతోషంగాఉందన్నారుఈకార్యక్రమంలో పంచాయతీ అధికారి మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శిరామాంజనేయులు, సిపిఐ నాయకులు, లక్ష్మీ రంగయ్య,స్వరనాగప్ప, దుబ్బన్న, శివశంకర్, దైవత్వం, సూర్యనారాయణ గురక ఆదినారాయణ, ఓబులేసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులతో కలసి టీ తాగిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో కలసి వారి సమస్యలు తెలుసుకుంటూ వారి కలసి టీ తాగిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పంచాయతీలకు ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరూ చేయడం జరిగిందని ప్రతి నెల కార్మికులకు వేతనం అందించేలా చూడాలని అధికారు లకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు కార్మికులు కూడా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు.

# క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందినజోష్ణ అనే అమ్మాయి గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతుంది ఈ విషయం గురించి పట్టణ టీడీపీ నేతల ద్వారా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు బాధితురాలుకుటుంబానికితనవంతుగారూ.1లక్ష ఆర్థిక సాయం అందించారు



# విద్యతోనే ప్రతి ఒక్కరికీ సమాజంలో తగిన గుర్తింపు

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోండి
- ఎంపీ పార్థసారథి - చదువు వే అన్నింటికీ మూలం - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**ఓడి చెరువు, సెప్టెంబర్ 21,మనంన్యూస్:** విద్యతోనే ప్రతి ఒక్కరికీ సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓ.డి చెరువు జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో రూ.కోటి 14 లక్షల 50 వేల తో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి పాటు హిందూపురం ఎంపీ పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,చదువుతోనే ప్రతి ఒక్కరికి సమా జంలో గౌరవం లభిస్తుందని అన్నారు. పేద విద్యా ర్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారనీ పేర్కొన్నారు. మంచి క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని ఎంపీ పార్థసారథి విద్యార్థులకు పిలుపునిచ్చారు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిధులకు వెను కాడకుండా వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ నాడు..నేడు పథకం తీసుకొచ్చి రంగులు మార్పు తప్ప విద్యాభివృద్ధికి ఏ మాత్రం పాటు పడలేదని పేర్కొన్నారు.చదువు ఉంటేనే భవిష్యత్తులో ఎక్కడైనా రాణించవచ్చునని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.విద్య యే అన్నింటికీ మూలం అన్నారు. ఎంత కష్టమైన తమ పిల్లలను బాగా చదివించుకోవాలని అందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందనీ ,ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి ఉద్యోగం పొందాలని నియోజకవర్గ జన సేన ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, లాయర్ రాజశేఖర్ ,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి, మండల ఎంపిపి పర్వీన్ భాను, ఎంఈఓ లు రమణ, సురేష్ బాబు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరద బాదితుల సహాయార్థం విద్యార్థులతో పాటు పలువురు నాయకులు 5 లక్షల రూపాయలు నగదును ఎమ్మెల్యేకి అందజేశారు

# గోరంట్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



**గోరంట్ల సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది కూటమి ప్రభుత్వనికి సాధ్యమని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయ కులు తెలిపారు.గోరంట్ల పట్టణంలోని కొలిమి చింతమాను వీధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరించారు.నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిల బెట్టుకున్న చంద్రన్న అని,16, 437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల,అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారని,లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు ప్రారంభించారని, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీఅని,ఉచిత ఇసుక విధానం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని,మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతికి నిధులు మంజూరు చేసి పంచాయితీ లను ఆదుకొన్నారని వారు తెలిపారుఈ కార్యక్రమంలోఎంపీడిఓరఘునాథ్ గుప్తా,చాకల రామచంద్ర ,నిమ్మల శ్రీధర్ , మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం,వార్డు సభ్యులునాగ రాజు,శ్రీ సైలం శ్రీనివాసులు, ఆమానుల్లా, రఫీక్ ,డీలర్ ఎస్ వి,నారా యణ, టైలర్ కృష్ణ, సనవుల్లా, చిన్న, నటరాజు, బాబు,రుద్ర,చంద్ర తో పాటు సచివా లయ సిబ్బంది, టిడిపి బిజెపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తాం... ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ప్రభుత్వ స్థలాలను భూ కబ్జాకు గురి కాకుండా పరిరక్షిస్తామని స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీని వాసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థాని కులు ఫిర్యాదు మేరకు శనివారం పట్టణంలోని 7 వ వార్డులో ఆయన పర్యటించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ పొట్టి శ్రీరా ములు పాఠశాల వెనక వైపు రోడ్డు స్థలం ఆక్రమణ చేస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు సంద ర్శించడం జరిగిందని తెలిపారు. కాబట్టి పట్టణంలో భూకబ్జాదారుల ఆటలు సాగనివ్వమ, రోడ్డు ఆక్రమణ చేస్తూ ప్లాట్ వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డిని ఆదేశించారు.నకిలీ పట్టాలు, రిజి స్ట్రేషన్లు చేసుకుని ఈ స్థలాలు మావంటూ వస్తున్నారని ప్రజలనుండి తమకు పిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాల జోలికి వచ్చినా, మున్సిపాలిటి స్థలాలను ఆక్రమించాలని చూసినా ఎంతటి వారైనా ఉపేక్షిం చబోమనిహెచ్చరించారు.ఏపార్టీవారైనా అధికా రులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని కోరారు. కార్యక్రమంలో పలువురు టిడిపి మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు

- ఇంజనీర్ విద్యార్థిని తల్లి తండ్రులు





**గుడిబండ(మడకశిర),సెప్టెంబర్ 21,మనంన్యూస్:** గుడిబండ మండలం, బైరేపల్లి గ్రామానికి చెందిన ఇంజనీర్ విద్యార్థిని దళిత చైత్ర అభ్యర్థన మేరకు స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చైత్ర కు తన సొంత డబ్బులతో ల్యాప్ టాప్ వితరణ చేసిన విషయం తెల్సిందే. దింతో విద్యార్థిని తల్లితండ్రులు శనివారం రోళ్ళ మండలం, హెూట్టె బెట్టగ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే ఎంఎస్ రాజును ఇంజనీర్ విద్యార్థిని చైత్ర తల్లితండ్రులు మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె అనంతపురంలో ఇంజనీరింగ్ కళాశాలలో 4వ సంవత్సరం ఇంజనీర్ విద్యాబ్యాసం చేస్తూ తన చదువులు పూర్తి చేసేందుకు ల్యాప్ టాప్ అవసరం ఉన్నందున ఎమ్మెల్యే రాజును తన కుమార్తె అభ్యర్థించడంతో స్పందించిన పెద్ద మనసున్న మహరాజు ఎమ్మెల్యే కొత్త ల్యాప్ టాప్ కొనుగోలు చేసి అందించడం మనం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని వారి ఆనందానికి అవదులే లేకపోవడం విశేషం.ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆపన్న హస్తం



**రాయదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం గవి సిద్దేశ్వర స్టీల్ ప్లాంట్ సంస్థ తమ వంతు చేయూతనందిం చారు.ఈ మేరకు జనరల్ మేనేజర్ అబ్దుల్ గౌస్ శనివారం రాయదుర్గం పట్టణంలోని శాసన సభ్యులు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వరద బాధితులను ఆదుకోవడానికి వారివంతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,00,116 ల చెక్కు(డీ డీ )రూపంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు అందజేశారు. వరద బాధితులకు సహాయం అందించిన గౌసిద్దేశ్వర స్టీల్ ప్లాంట్సంస్థజనరల్మేనేజర్అబ్దుల్గౌస్ను ఎమ్మెల్యే కాలవ అభినందించారు.

# ఘనంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు

- గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజు

**మడకశిర, సెప్టెంబర్ 21,మనంన్యూస్**: రొళ్ల మండలంలో ఐసిడిఎస్ అధ్వ ర్యంలోశనివారం సీమంతాలు కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజుహాజరయ్యారు.అంగన్వాడీసమక్షంలోసాంప్రదాయ బద్దంగా నిర్వహించిన సీమం తాలులో గర్భిణీ స్త్రిలను దీవించారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు ఇంచార్జీ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎస్. రవిభూషణ్ తదితరులు అంగన్వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను తిలకించారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్, అంగన్వాడీల ఆధ్వర్యంలో ఘనంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రక్తహీ నత తగ్గించి సుఖప్ర సవాలు జరగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అనేక పౌష్టి కాహారాలు అందిస్తోందన్నారు.దీన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకునిలబ్దిపొందాలన్నారు.అంగన్వాడీకేంద్రాలను సక్రమంగా నిర్వహించాల న్నారు.అదేవిదంగాప్రభుత్వంపిల్లలకు గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాలను సక్రమంగా అందిస్తూ నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ,అంగన్వాడీ సూపర్ వైజర్లు కార్యకర్తలు, ఆయాలు పల్గిన్నారు.



# సంపద సృష్టించడం రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేసే సత్తా సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

### అందుకే ప్రతిఒక్కరు చంద్రన్నకు పట్టం కట్టారు - ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**రొళ్ల(మడకశిర), సెప్టెంబర్ 21,మనంన్యూస్:** సంపద సృష్టించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసే సత్తా సిఎం చంద్రబాబు నాయుడు ఒక్కరితోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. రొళ్ల మండలం, పంచాయతీ కేంద్రమైన హొట్టేబెట్టలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు టిడిపి ఇంచార్జ్ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎస్. రవిభూషణ్, మండల కన్వీనర్ దాసిరెడ్డి,తదితరులు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వంద రోజుల్లో ఫించన్లు రూ. 4వేలకు పెంపు, మెగా డిఎస్సి ప్రకటన, పేదలకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ సుజలస్రవంతి తాగునీటి పథకం ఏర్పాటు తదితర ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందేనన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పంచాయితీలకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీల అభివృద్ధికి బాట వేయడం జరిగిందన్నారు. వంద రోజుల్లో తెలుగుదేశం హయంలో మడకశిర నియోజకవర్గానికి రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వక్క మార్కెట్ మంజూరు, మడకశిరను పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు నాంది పలకడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో వ్యవస్థలను నిర్వీర్యంచేసి సాక్షాత్తు కలియుగ దైవమైన తిరుపతి వెంకన్న సన్నిధిలో కూడా హైందవ ధర్మాన్ని మంటగలిపిన వ్యక్తి జగన్ రెడ్డినన్నారు. రొళ్ళ మండలంలో శ్రీనిధి మండల సమైక్య సంఘం వారికి 365 సభ్యులకు రూ మూడు కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉన్నతి సంఘం ద్వారాఎస్సీ, ఎస్టీలకు వడ్డీ లేని రుణంరూ50లక్షలుమంజూరుచేయడంజరిగిందన్నారు. ఏది ఏమైనను ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తూ మడకశిర నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన ద్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్రకార్యవర్గసభ్యులుముద్దరాజు,ఎంపీడీఓ ఆజాద్, మండలసమైక్య కార్యాలయంఏపీఎం,సిసిలు,విఓలు,అంగన్వాడీకార్యకర్తలు స్థానిక నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు,ఎన్డిఏ కుటమి నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# అసిస్టెంట్ సర్వేయర్ పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**అమరాపురం, సెప్టెంబర్ 21,మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి గ్రామానికి చెందిన అతినిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకుని గ్రామ సచివాలయం అసిస్టెంట్ అసర్వేయర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మాల పవన్ కళ్యాణ్ దురదృష్ట వసాత్తు వద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన విషయం తెల్సిందే. విద్యుత్ షాక్ ప్రమాదంలో పవన్ తల్లి కూడా విద్యుత్ షాక్ కు గురి కావడంతో ఆమె కాలు విరిగి అస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెల్సిందే. మృతుడి అన్న మధు సూదన్



కూడా ఉన్నత చదువులు చదువుకున్నాడు. వైసిపి ప్రభుత్వ పాలనలో తమ్మడేపల్లి గ్రామ వాలంటీర్గా నిష్టవంతంగా సేవలు అందించి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం పొట్ట కూటి కోసం కర్నాటకలో చాలి చాలని జీతంతో పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న తమ్ముడు ప్రమాద వసాత్తు విద్యుత్ షాక్ కు గురై అకాల మరణంతో, తల్లి కూడా ప్రమాదంలో తనకాలుపోగొట్టుకుంది. దింతోఆ కుటుంబం అనాథగా మిగిలింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించిప్రమాద వసాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినఅసిస్టెంట్సర్వేయర్పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని ఆదుకుని అన్న మధుసూదన్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల్సిందిగా గ్రామస్తులు,కోరారు.

# మాదిగల కృతజ్ఞతా యాత్ర జయప్రదం చేయండి

**పుట్టపర్తి సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ఈనెల 27 తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 27న ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించు కృతజ్ఞతా యాత్రను జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు తెలిపారు. ఈ మేరకుశనివారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సాయిఆరామంలో కృతజ్ఞతా యాత్ర కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు చట్టసభలలో అవకాశం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం గుర్తింపు నిచ్చి 14 మందికి అవకాశాన్ని ఇచ్చి , మాట నిలబెట్టుకున్న చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ



చేసి మాదిగలను అన్ని విధాల ఆదుకుంటారని ఆకాంక్షించారు. మాదిగల కృతజ్ఞతాయాత్ర ఆగస్టు 16న హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు చారని, అందులో భాగంగా సెప్టెంబర్ 27న ఛలో అనంతపురం యాత్రకు సత్యసాయి జిల్లా మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలివచ్చి అనంతపురంలో కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోఏపీ ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి ఏ.జీ.తిప్పయ్య, జిల్లా నాయకులు పెనుకొండ నరసింహులు, రజినికాంత్, ఎంఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఆదిశేషు, నాయకులు సుందర్ రాజు, గోరంట్ల నాగరాజు, లక్ష్మయ్య, కుమార్, అంకాలప్ప, సీనప్ప, నరసింహులు, గణేష్, రామంజి, నిడిమామిడి బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు : ఎస్సై మునీర్ అహ్మద్

**చిలమత్తూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకుంటేనే మంచి ప్రయోజకులు అవుతారని చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న పొట్టి శ్రీరాములు జెడ్పీ హై స్కూల్లో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడూ చెడు మార్గంలో వెళ్ళరాదని సూచిం చారు. మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని తెలిపారు. మండలంలోని పాఠశాలలు, కళాశా లలపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. ఎవరికైనా చెడు అలవాట్లు ఉంటే వెంటనే పసి గట్టేస్తామని హెచ్చరించారు. అందుకే మంచి అలవాట్లతో చదువుపై దృష్టి పెట్టాలని సూచిం చారు. విద్యార్థులను సరైన మార్గంలో నడపాల్సిన భాద్యత అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లిదండ్రులకు ఉందని గుర్తు చేశారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మైనర్లు డ్రైవింగ్ చేయడం , బైక్ లపై స్టంట్ లు చేయడం, మత్తు పదార్థాల సేవించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరిం చారు. మరో వైపు ఆకతా యులు, అల్లరిమూకలు పాఠశాలల వద్దకు చేరి చిల్లరచేష్టలు చేస్తే తాటతీస్తామని హెచ్చరిం చారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయనీ,నిరంతరం పర్యవేక్షణ ఉంటు ందనీ తెలిపారు. ఈకార్యక్ర మంలో పాఠశాల ఉపా ధ్యాయులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి...సర్పంచ్ రుద్రేశ



**డి. హిరేహాల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** టిడిపి ప్రభుత్వంలోని గ్రామాలఅభివృద్ధిటిడిపి ప్రభుత్వానికి సాధ్యమని సర్పంచ్ రుద్రేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో మల్పనగుడి సర్పంచ్ రుద్రేశ్ కాలవ శ్రీనివాసులు సమక్షంలో,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నడుమ తెలు గుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సర్పంచ్ రుద్రేశ్ మాట్లాడుతూ మల్పనగుడి గ్రామ ప్రజలు నన్ను నమ్మి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నారు. కాబట్టి గ్రామ అభివృద్ధి కొరకు ఇన్ని రోజులు వేచి ఉన్న గత ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి మోక్షం దక్కలేదు. గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యమని, మా గ్రామ ప్రజలు నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించారు కాబట్టి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని, తెలుగుదేశం పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కొనియాడారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మా గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్పనగుడి తెలుగుదేశం నాయకులు దుర్గన్న తిమ్మప్ప ఉమేష్ వెంకటేశులు గౌవిసిద్ద హనుమయ్య డ్రైవర్ తిమ్మప్ప కృష్ణమూర్తి బసవరాజుతదితరులు పాల్గొన్నారు.

# మర్తాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..



**గార్లదిన్నె సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల పరిధిలోని మర్తాడు గ్రామంలోఎమ్మెల్యే బండారు శ్రావణి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన చల్ల నాగరాజ్ .కూటమి నాయకులు కార్యకర్తలుతో కలసి ఇంటింటికి వెళ్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనంగా " ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ప్రభుత్వం అమలు చేసిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను పాంప్లెట్స్ ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఇటువంటి మంచి ప్రభుత్వం యొక్క పనితీరు ఏ విధంగా ఉందో ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ను పరిశీలించిన జిల్లా అధికారులు

**పుట్టపర్తి సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని వెంకట గారి పల్లి గ్రామ సచివాలయ విలేజ్ హెల్త్ క్లినిక్ ను శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారులు శనివారం పరిశీలించారు. సచివాలయ పరిధిలోని వెంకట గారిపల్లి గ్రామంలో వైద్య సేవలను జిల్లా వైద్య కార్యనిర్వాహణ, పర్యవేక్షణ అధికారి డాక్టర్ కె సి కుళ్లాయప్ప నాయక్ అధ్వర్యం లోని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం జిల్లా గణాంక అధికారి కళాధర్, ఐడిఎస్పి డాటా మేనేజర్ సుబ్బరావ్తనఖినిర్వహించారు. ఈసందర్భంగాగ్రామంలో ప్రజలకు అందించు వైద్య సేవలు, నమోదు కు సంబందించిన రికార్డులను, రిపోర్టులను పూర్తి స్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి సచివాల పరిధిలో అందించి సేవల గురించి విచారించారు, సేవలను ఆన్లైన్ చేయడముద్వారా అర్హులైన వారికి అందవలసిన సేవలు సకాలములో అందునట్లు చేయునని, గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, కిశోర బాలికలకు ప్రతిఒక్కరికి అందవలసిని వైద్య సేవలు సకాలములో అందుటకు సహకరించునని తెలిపారు. ఈ సందర్భంగా పలు సలహా లు సూచనలు చేశారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ , ఎమ్మెల్ హెచ్పి లక్ష్మి నరసమ్మ ఆరోగ్య కార్యకర్త నాగ జ్యోతి ఆశా కార్య కర్తలు చెన్నకృష్ణమ్మ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చినప్పుడే మంచి ప్రభుత్వం

నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం. సెప్టెంబర్ 21 మనంన్యూస్ ప్రతినిధి:** ప్రజలకిచ్చిన హామీలన్నీ నేరబవేర్చినప్పుడే అది మంచి ప్రభుత్వం అవుతుందని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. శనివారం ఆయన నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల నీరు ప్రగతి ఉద్యానవనంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవనంలో మేయర్ వసీంతో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.వారందరూ చీపుర్లు పట్టుకొని పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ వసీం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేసిన దాఖలాలు ఏనాడు లేవన్నారు.గత ఎన్నికల సమయంలో సూపర్ 6 హామీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. 100 రోజుల పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు..నేడు ఇది మంచి ప్రభుత్వా మంటూ ప్రజల వద్దకు వస్తున్నారన్నారు.ఆయన ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలు ఏమయ్యా యన్నది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ప్రధానంగా ఇంటిలో ఎంతమంది ఉన్నా రు.15 వేలు చొప్పున తల్లికి వందనం పేరుతో ఇప్పటివరకూ ఏమీ ఇవ్వలేదన్నారు.నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఎవరికి ఇచ్చారని,ఉచిత బస్సు ప్రయాణం ఏమైందని, 3 సిలిండర్లు ఎప్పుడిస్తారని ప్రశ్నిం చారు. ముఖ్యంగా రైతు భరోసా ఏమైందో టీడీపీ నేతలు ప్రజలకు చెప్పాలన్నారు.జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను తొలగించి రూ.99లకే మద్యం ఇస్తున్నామని ఇంటింటికీ వెళ్లి చెపుతుండడం మంచిదా అని ఆయన ప్రశ్నించారు.100 రోజుల పాలనలో టీడీపీ నేతలు కక్షసాధింపు చర్యలు, ప్రాజెక్టుల పేర్లు మార్పు, సెబ్ రద్దు,సీబీఎస్సి సీట్లు రద్దు వంటివి తప్పా చేసింది ఏమిటన్నారు. ముఖ్య మంత్రిగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మిస్తే అందులో మెడికల్ సీట్లు కూడా వద్దని కేంద్రానికి లేఖ రాయడం బాధాకరమన్నారు. గతంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. అభివృద్ధి చేసి చూపించార న్నారు.టీడీపీ నేతలు ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు రోజుకొక ఇస్యూ తీసుకువస్తూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారన్నది ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. అనంతపురం టి.డి.పి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 100 రోజుల పాలనలో ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎంతవరకూ నెరవేర్చారని ప్రశ్నించారు..నగరంలోఅండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణము, డంపింగ్ యార్డ్ మార్పు, పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి కల్పన, రింగ్ రోడ్డు ఏర్పాటు హామీలను ఆయన నిలుపుకోవాలన్నారు. కావాలంటే ఇంకో 100 రోజులు సమయం తీసుకొని నెరవేర్చడానికి ప్రయత్నించాలని మేయర్ సూచించారు.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిప్రజల్లోఉందనిగత పాలనకు ప్రస్తుత పాలనకుఉన్నతేడాను ప్రజలంతా గమనిస్తున్నార న్నారు. కార్యక్రమంలో కమల్ భూషణ్, కొండ్రెడ్డి ప్రకాశ్‌రెడ్డి,కాకర్లశీనా,పలువురు నేతలు పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన ఉద్యోగికి సన్మానం



**బొమ్మనహల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని పిహెచ్‌సి పరిధిలో గల ఉపకేంద్రం ఉద్దేహాల్ గ్రామంలో నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న జైనాభి సూపర్వైజర్‌గా పదోన్నతి పొందటంతో అక్కడి సిబ్బంది అయిన గోవర్ధన్ ఆశ వర్కర్లు ఆమెను దృశ్యాలువ తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎం ఎల్ హెచ్ పి,104 సిబ్బంది మాట్లాడుతూ విధులలో భాగంగా ఇక్కడికి వచ్చిన రోగుల పట్ల ప్రేమానురాగాలతో మాట్లాడుతూ, ఆమె ప్రజలకు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి పదోన్నతిని ఇవ్వడం పట్ల మేము అందరూ అదృష్టంగా భావిస్తున్నామని, రాబోవు భవిష్యత్తు కాలంలో ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో పొందాలని ఆ దేవుని మనసారా కోరుకుంటు న్నామని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలోఉద్దెహల్‌ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల ఎన్డీఏ మంచి ప్రభుత్వానికి నడిరోడ్డులో జగన్ బొమ్మ కనపడలేదా? ఇది దేనికి సంకేతం

**పామిడి సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో దర్శనమిస్తున్న జగన్ బొమ్మ. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజుల దాటింది ఆనీ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలతో సంబరాలు చేసుకుంటున్నారు, కానీ పోలిస్ స్టేషన్ ముందే నడి రోడ్డులో జగన్ బొమ్మ ప్రతి రోజు అందరు అధికారులు ,ఎన్డీఏ కార్యకర్తలు ,నాయకులు ,ముఖ్యంగా పోలీసువారు ,నిత్యం అటు ఇటు తిరుగుతూనే ఉంటున్నా ఇప్పటివరకు జగన్ బొమ్మ ని తొలగించలేదు. ఎందుకని అధికారులకు సమయం దొరకడంలేదా ? లేక ఇంకా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలోనే ఉన్నామని భ్రమలో ఉన్నారా? ఇంతకుమునుపున్న పోలిసు అధికారులు పక్కా వైఎస్ఆర్సీపీకి కొమ్ము కాశారు అని అది అందరికీ తెలిసిన విషయమే, అయినా ఇంకెప్పుడు తొలగిస్తారు అని ప్రజలు కార్యకర్తలు వాపోతున్నారు.

# వానవోలు తాండలో...ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..





**గోరంట్ల సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా.... గోరంట్ల మండల పరిధిలోని వానవోలు మరియు వానవోలు తండాలో కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి వెళ్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.. ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనంగా " ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ప్రభుత్వం అమలు చేసిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను పాంప్లెట్స్ స్టిక్కర్స్ ద్వారా వానవోలు వానవోలు తండా పంచాయతీలోని ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి మొదలుపెట్టిన అన్న క్యాంటీన్ల పున ప్రారంభం, రైతులను ఉద్దేశించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అవ్వ తాతల పింఛన్లు ఒకేసారి నాలుగు వేలకు పెంచడం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇవ్వడం, విజయవాడ వరద బాధితులకు అండగా నిలబడిన తీరు, నిరుద్యోగ యువతకుఅండగాప్రకటించినమెగాడీఎస్సీ...వీటన్నిటిమీదప్రజలకు అవగాహన కల్పించారు.ఇటువంటి మంచి ప్రభుత్వం యొక్క పనితీరు ఏ విధంగా ఉందోప్రజలకుతెలియజేసారు.వానవోలువాన వోలుతండా పం చాయతీలకు సంబంధించినకూటమినాయకులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీహార్‌లో అనంత విద్యార్థిని ఆత్మహత్య



**అనంతపురం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** బీహార్ - పాట్నాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీలోబి.టెక్ చదువుతున్న అనంతపురం జిల్లాకు చెందిన పల్లవిరెడ్డి(20) శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమెఆత్మహత్యకు కారణాలు తెలియాల్సివుంది. కాగాపల్లవిరెడ్డిమృతితోక్యాం పస్‌లో విద్యార్థులు పరిపాలన విభాగం అధికారులకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు.ఆందోళన నిర్వహిం చారు. ఎన్.ఐ.టీ సిబ్బంది తీరుపై మండిపడ్డారు.

# చేనేత నాయకుడు జింక రామాంజనేయులుకు ఉత్తమ చేనేత అవార్డు



**ధర్మవరం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంకు చెందిన చేనేత నాయకుడు జింక రామాంజనేయులుకు సెంట్రల్ సిల్క్ బోర్డు వారిచే ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సెంట్రల్ సిల్క్ బోర్డ్ డైరెక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. సెంట్రల్ సిల్క్ బోర్డు ప్లాటినం జూబ్లీ వార్షికోత్సవాల సందర్భంగా చేనేత రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ చేనేత అవార్డును బిజెపి చేనేత నాయకులు జింక రామాంజనేయులుకు అందజేశారు.ధర్మవరంకు చెందిన జింక రామాంజనేయులుకు అవార్డు లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు చేనేత ప్రముఖులు, బీజేపీ శ్రేణులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులందరూ ఈ కేవైసీ తప్పక నమోదు చేసుకోవాలి

వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య

**ధర్మవరం సెప్టెంబర్ 21 మనంన్యూస్:** రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణయ్య కోరారు.శనివారం ఆయన వ్యవసాయ మండల అధికారి ముస్తఫాతోపాటు కునుతూరు, పోతుకుంట గ్రామాలలో పర్యటించారు.పంట నమోదు చేసుకున్న రైతులకు ఈకేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులందరికీ ఈకేవైసీ ని ఈనెల 23లోగా గడువులోపు పూర్తి చేయించాలన్నారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కరుణాకర్, శ్రీనాథ్, రైతులు పాల్గొన్నారు.



# ప్రముఖ ఆగమ ప్రవీణులు నరసింహ భట్టర్‌కు ఘన సన్మానం

- శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం నిర్వాహకులు



**అమరాపురం, సెప్టెంబర్ 21, మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరా పురం పట్టణంలోని శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో అమరాపురంనకు చెందిన ప్రముఖ ఆగమ ప్రవీణులు ఎన్. నరసింహభట్టర్‌ను కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభ్యర్థనను మన్నించి నరసింహభట్టర్ వినాయక చవితి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామివారి ప్రతిమను ప్రతిష్టించిన మొదలుకుని నిమజ్జనం రోజు వరకు వినాయక మండపంలో ఉదయం, సాయంత్రం రోజు స్వామివారి సేవలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహభట్టర్ కు భక్తి పూర్వక సత్కారం చేసినట్లుశ్రీవరసిద్ధవినాయకసేవాసంఘంనిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోకమిటీనిర్వాహకులు,సభ్యులు,పట్టణవాసులు,భక్తులు పాల్గొన్నారు.

## భూమానందశ్రమలో నిత్యాన్నదానంకు అనూహ్య స్పందన

- ఆశ్రమం వ్యవస్థాపకులు వాస్తు పండిత్ ధనుంజయ స్వామి



**మడకశిర, సెప్టెంబర్ 21,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులోగల శ్రీ భూమానందశ్రమంలో ఇటీవలే ప్రారంభించిన నిత్యాన్నదానంనకు భక్తులు, ప్రజలు నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందక చర్ల ధనుంజయస్వామి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆశ్ర మంలో గతంలో పౌర్ణమి రోజున భక్తులకోసం అన్నదానోహం నిర్వహిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఆ భగవంతుడి, శ్రీ అన్నపూర్ణేశ్వరి కృపకటాక్షంతో దాతల ప్రోత్సాహంతో ఇటీవలే ఆశ్రమంలో నిత్యాన్నదానం ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం, రాత్రి రెండుపూటలు ఆశ్రమంలో నిత్యాన్నదానం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ఆశ్రమంలో ప్రతినెల 3వ తేదీన ఉచిత వాస్తు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సదురా ప్రాంతాలనుంచి ఆశ్రమానికి వచ్చేవారికి కూడా నిత్యాన్నదానం ఎంతగానో ఉపయోగపడుతుందని స్వామీజీ వివరించారు.

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నూతన డిఐజిగా పి.విజయలక్ష్మి

శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



**అనంతపురం సెప్టెంబర్ 21 మనంన్యూస్ ప్రతినిధి :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రే షన్ శాఖ అనంతపురం జిల్లా డిఐజిగా పి.విజయలక్ష్మి నియ మితుల య్యారు.శనివారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీఐజీ మాధవి ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న డిఐజి విజయలక్ష్మిని అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన డిఐజి విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సంద ర్భంగా నూతన డిఐజిని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా అధికారులు, పలువురు సబ్ రిజిస్ట్రర్లు, ఆ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షామీర్, తదితరులు ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. శాఖ అభివృద్ధి కోసం సంఘం తరపున సహాయ, సహకారాలు అం దజేస్తామని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షామీర్ తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన బాల మేధావి పాఠశాల యాజమాన్యం



**డి.హిరేహళ్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** విజయవాడ వరద బాధితు లకు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం విరాళం వితరణ. ఈ సందర్భంగా మండల పరిధిలోని కళ్యం గ్రామంలోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎం. వన్నూరు స్వామి రాయ దుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిసి వారి వంతుగా ముఖ్య మంత్రి సహాయ నిధికి 50 వేల రూపాయలను చెక్కురూపంలో ఆయనకు అందజేశారు. ఈ మేరకు శాసనసభ్యులు కాలవ బాల మేధావి యాజమా న్యాన్ని, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి ధన్యవాదములు తెలిపినట్టు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వరద వల్ల అతలకు తలమైన విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి చలించి ఎంతోమంది దాతలు వారి వారి వంతుగా సహాయం చేయడా నికిస్వచ్ఛందంగాముందుకురావడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మా పాఠశాల తరపున మా వంతుగా సహాయం కూడా అందించడం జరిగిందని, ఈ సహాయాన్ని మా చేతుల మీదుగా ఎమ్మెల్యేకు అందించడం మాకెంతో ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# రిక్కీ భుయ్ మెరుపులు..

- సెంచరీకి చేరువలో తెలుగు తేజం - అర్ధ సెంచరీ చేసిన శ్రేయస్ అయ్యర్ - ఇండియా - డీ 244/5.. ఇండియా - బీతో మ్యాచ్

- అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్న పరాగ్, రావత్..ఇండియా - ఏ జట్టు 270/6.. ఇండియా - సీతో మ్యాచ్



**అనంతపురం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** దులీప్ ట్రోఫీలో తెలుగు తేజం రిక్కీ భుయ్ దూకుడు కొనసాగిస్తున్నాడు. అనంతపురం నగర శివారులోని ఆర్డీటీ క్రికెట్ స్పోర్ట్స్ విలేజ్‌లో శనివారం ఇండియా బీ-తో జరిగిన మ్యాచ్‌లో.. ఇండియా -డీ జట్టు ఆటగాడు రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మరో పది పరుగులు చేస్తే టోర్నీలో రెండో సెంచరీకు చేరువ కానున్నాడు. ఇండియా - డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా- బీ జట్టులో ఆల్‌రౌండ్ వాషింగ్‌టన్ సుందర్ అర్ధ సెంచరీచేశాడు.ఇండియా-సీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా- ఏ జట్టు క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్‌రావత్ అర్ధ సెంచరీలతో రాణించారు. ఆదివారం చివరి రోజు ఆట జరగనుంది.

**రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్.. ఇండియా డీ 244/5:** ఇండియా డీ జట్టు క్రీడాకారుడు రిక్కీభుయ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్ర కుర్రాడు చూడచక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించాడు. కేవలం 87 బంతుల్లో 10 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 90 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నాడు. రిక్కీ భుయికి తోడుగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 50 (7 ఫోర్లు, ఒక సిక్సర్), సంజు సామ్సన్ 45 (5 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. దేవదత్ పడిక్కల్ 3, శ్రీకర్ భరత్ 2 పరుగులతో నిరాశపరిచ్చారు. దీంతో ఆటముగిసే సమయానికి ఇండియా - డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. ఇండియా - బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3, నవదీప్‌శైనీ 2 వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఉదయం ఓవర్‌నైట్ స్కోర్ 210/6తో ప్రారంభించిన ఇండియా - బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 282 పరు గులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో వాషింగ్‌టన్ సుందర్ 82 (7 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియా - డీ జట్టు బౌలర్లలో సౌరభ్‌కుమార్ 5, అర్ష్‌దీప్ సింగ్ 3, ఆదిత్యథాక్‌రే 2 వికెట్లు తీసుకున్నాడు. ప్రస్తుతం ఇండియా - డీ జట్టు 311 పరుగుల ఆధిక్యతతో ఉంది.





**ఆకట్టుకున్న పరాగ్, శాశ్వత్ రావత్.. ఇండియా- ఏ 270/6:** ఇండియా ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్ రావత్ అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు. రియాన్ పరాగ్ 101 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 73, శాశ్వత్ రావత్ 67 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 53 పరుగులు చేశారు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34, కుమార్ కుషగ్ర 40 పరుగులు చేశారు. ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది. ఇండియా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, గౌరవ్‌కుమార్, మనవ్ సుతార్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓర్‌నైట్ స్కోర్ 216/7తో ప్రారంభించిన 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అభిషేక్ పోరెల్ 82 పరుగులు చేశాడు. ఇండియా ఏ బౌలర్లు అవేష్‌ఖాన్, అకీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. ప్రస్తుతం ఇండియా ఏ జట్టు 333 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## స్వచ్ఛత మీ సేవపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఆమడగూరు సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** స్వచ్ఛభారత్ ను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత మీసేవ కార్యక్రమాన్ని నిర్వహి స్తుందని మండల హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛత మీసేవపై టెలివిజన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏ ఈ సుదర్శన్ యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ ఆదినారాయణ లు మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌ను స్ఫూర్తిగా తీసు కుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వచ్ఛత మీసేవ కార్యక్రమం ద్వారా 15 రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పరిసర పరిశుభ్రత పాటించేందుకు ఈ కార్యక్ర మం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులుతమగ్రామాలలోతమఇంటి పరిసరాలలో పరిశుభ్ర పాటించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాల న్నారు. అనంతరం టెలివిజన్ ద్వారా ప్రభుత్వం చేపట్టే స్వచ్ఛత మీ సేవపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం కెజిబివి పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**అమరాపురం, సెప్టెంబర్ 21,మనంన్యూస్:** అమరాపురం సమీపంలోని హలుకూరు వద్దగల కెజిబివి(కస్తూరిబా గాంధీ) రెసిడెన్సియల్ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడుతూ పాఠశాలలో విద్యా బ్యాసం, భోజనాలు పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఉపాధ్యాయులు చదువులు బాగానే చెప్పిస్తున్నారా, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా తదితర విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శోభ, ఉపాధ్యా బృందం, సిబ్బందితో సమావేశమై ప్రస్తుతం వర్షకాలం అయినందున సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నం దున పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. అదే విదంగా విద్యార్థులకు వేడివేడి భోజనం సమయానికి సరిగా అందించాల న్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిందిగా ప్రిన్సిపాల్ కు పలుసూచనలు,సలహాలుఇచ్చారు.విద్యార్థులకుక్రమశిక్షణతో కూడిన విద్యా నభ్యశించాలనిమంచిఉత్తీర్ణతసాధించేదిశగాప్రత్యేకదృష్టి సారించాల న్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయ కుడు కె. నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, బిసి సెల్ నాయకుడు ప్రసాద్,ప్రిన్సిపాల్‌శోభ, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.



# వంద రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేసి మంచి ప్రభుత్వం అని నిరుపించాం




ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

**పామిడి సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలతో 100 రోజుల పరిపాలనలో భాగంగా మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తాం.ఈ కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరామ్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో మేలు చేసి చూపించామని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పామిడి పంచాయతీలో ఆయన అధికార యంత్రాంగంతో టిడిపి నేతలతో కలిసి కార్యక్ర మంలో ప్రజలకు గత 100 రోజుల్లో చేసిన కార్యక్రమాలను గురించి వివరించారు. అలాగే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా జనసేనా మండల అధ్యక్షుడు ధనుం జయ మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారన్నారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా కేవలం వంద రోజుల్లోనే తమ కూటమి ప్రభుత్వం అనేక హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి నాలుగు సంవత్సరాలకు పెంచినట్టు కాకుండా పింఛన్ మొత్తాల పెంపు ఒక్కసారిగా పెంచి చూపించింది ,అలాగే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు ఇలా చాలా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పామిడి ఇంచార్జ్ గుమ్మనూర్ ఈశ్వర్ మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన నిధులు కూడా అందించామన్నారు. ఓవైపు వరదలు, మరోవైపు అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నడుపుతున్నారని ఆయన కొనియాడారు.ఈ వంద రోజుల్లోనే అమరావతికి 15,000 కోట్లు, పోలవరానికి 12,500 కోట్ల రూపాయలు, చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. పంచాయతీల అభివృద్ధికి నిధులు కూడా విడుదల చేశారని ఆయన గుర్తు చేశారు. టిడిపి నాయకుడు ఆర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు.మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లోఎక్కువ భాగం అమలు చేశామని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మండల పంచాయితీ కార్మికులకు ఎంఎల్ఏ జయరామ్ శానిటైజ్ వస్తువులను ఇచ్చి సన్మా నించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఆర్ ఆర్ రమేష్ , బీజేపీ అధ్యక్షుడు అంజినాయిక్ చౌహాన్, రాజశేఖర్ గౌడ్, పామిడి తహసిల్దార్ శ్రీధర్ మూర్తి ,ఈఓఆర్డి శశికళ ,ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, పామిడిపంచాయితిసెక్రటరీ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడుకాయల మహేష్ లంగాల గౌస్ పీరా .బొల్లు శ్రీనివాస్ రెడ్డి ,సంజీవా, రాజేష్ నాయక్ .రమేష్ నాయిక్. అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్య కర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# ఇదో అదృష్టం

- నిండు గర్భిణీలు ప్రత్యక్ష దైవాలు
- సామూహిక శ్రీమంతాలలో దగ్గుపాటి శ్రీలక్ష్మి



**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్:** నిండు గర్భిణీగా ఉన్న ప్రతి మహిళ కనిపించే ప్రత్యక్ష దైవాలేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి అభిప్రాయం. స్థానిక పాతూరు లోని 12వ డివిజన్ నందు గల బీరప్ప వీధి, ధర్మపువీధి అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసస్తవాలలో భాగంగా శనివారం సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జనబలం బాబా ఆధ్వర్యంలో సీడిపిఓ లలితమ్మ, సూపర్వైజర్ విష్ణువర్ధని, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మి హాజరై కాబోయే అమ్మలను గౌరవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కవిత, భూమ శ్రీలత, 13వ డివిజన్ లక్ష్మీ నాయుడు, అంగన్వాడీ వర్కర్లు జయ భారతి, మాధవి లత, ఆర్ పి లు, సంఘ సభ్యులు రాజా, ఆచారి బాల నాగరాజు, జనబలం బాలు, శ్రీధర్, లబ్ధిదారులు పాల్గొన్నారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఆహారం గురించి ఏవైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకొని రావాలని ఈ కార్యక్రమంలో దగ్గుపాటి శ్రీలక్ష్మి ఈ సందర్భంగా అందరికి గుర్తు చేశారు.

# మాజీ ఎమ్మెల్యే విమర్శలపై మండిపడ్డ సిమెంట్ పోలన్న

**అనంతపురం, సెప్టెంబర్ 21, మనంన్యూస్ :** అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మీడియా సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలపై తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లోనే 100 పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాదన్నారు. పింఛన్ పథకాన్ని ఒకేసారి రూ.4వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. అలాగే ప్రభుత్వం రాగానే డీఎస్సీపై తొలి సంతకం చేసి వేల ఉద్యోగాలకు శ్రీకారం చుట్టింది ఎన్డీయే ప్రభుత్వం కాదా ! అని ప్రశ్నించారు. పేదవాడికి రూ.5లకే అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్లు ఇలా చెప్పుకుంటూ పోతే.. అనేక పథకాలు 100 రోజుల్లో చేశారన్నారు. మీ ఐదేళ్ల వైసీపీ హయాం లో ఏమీ చేసింది లేదన్నారు. అనంతలో ఒకేసారి నాలుగు అన్నా క్యాంటీన్లను ప్రారం భిం చారని, డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ.. అనంతను సర్వాంగసుందరంగాతీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముందుకెళ్తున్నార న్నారు. ప్రజల



మన్ననలను పొందుతున్న దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పైలేనిపోనివిమర్శలు చేయడం తగదన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక.. లేనిపోని విమర్శలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే అనంతకు హితవు పలికారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్** : కోర్ట్ రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ను పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. మానవ జీవితానికి క్రీడలు ఒక ప్రత్యేకమైన పాత్రను తీసుకువస్తాయన్నారు . మనం అనేక రకాల ఆందోళనలు, ఒత్తిడితో ఉంటామని.. వాటి నుంచి విముక్తి కలగాలంటే క్రీడల పైన ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల ద్వారా శరీరాకృతి కూడా మారుతుంది అందుకే పాఠశాలలు, కాలేజీలలో క్రీడలు ప్రత్యేకమైన పాత్రను పోషిస్తాయన్నారు . ప్రపంచంలో ఆటల ప్రాముఖ్యత అందరికి తెలుసని, దాని వల్లనే ప్రతి నాలు గేళ్లకు ఒకసారి ఒలంపిక్స్ నిర్వహిస్తారన్నారు . సమాజంలో విద్యతోపాటు క్రీడలు కూడా ప్రత్యేకమైన పాత్రను నిర్వహిస్తున్నాయని, కావున నేటి విద్యార్థులు విద్యతో పాటు ఆటలకు కూడా ప్రాముఖ్యతను ఇవ్వాలని, విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అనంతరం క్రీడలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ చైతన్య పాఠశాల ఆవరణం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సందడిగా.. కోలాహలంగా అగుపించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ తబస్సుం, ఏవో గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు భారతి, మంజుల, పిఈటి లు భరత్, గాయత్రి, అన్వేష్ పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను కనిపించకుండా కటౌట్లు దేశానికే అవమానం

తక్షణం తొలగించండి మరోసారి పునరావృతం కాకూడదు - వైసీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య

**బుక్కరాయసముద్రం,సెప్టెంబర్ 21, మనంన్యూస్:** ప్రపంచానికే ఆదర్శం దేశానికి మార్గదర్శకం. భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కనిపించకుండా కటౌట్లతో కప్పేయాలని చూడడం యావత్ జాతికే తీవ్ర అవమానమని వైసిపి ఎస్సీ సెల్ కన్వీనర్ వరికుటి కాటమయ్య తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ కటౌట్లతో కప్పి



పుచ్చే ప్రయత్నం చేసిన వారిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మహానుభావుని వద్ద ఇలాంటి చేష్టలు చేయడం నీతిమాలిన చర్య అని అభివర్ణించారు. తక్షణం వాటిని తొలగించి, మరోసారి ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారపాలకులపై ఉందనిఘాటుగాతెలిపారు. కాదు కూడదని జాతినే అవమానపరిచేలావ్యవహరిస్తే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రజా, కుల,విద్యార్థి,కార్మిక,కర్షక,రైతుసంఘాల ఆధ్వర్యం లో భారీ స్థాయిలో ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : సిడిపిఓ శాంతలక్ష్మీ

**అమరాపురం, సెప్టెంబర్ 21,మనంన్యూస్:** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతనని గుడిబండ ఐసిడిఎస్ప్రాజెక్ట్,సిడిపిఓ.శాంతలక్ష్మీ తెలిపారు. అమరాపురం మండలంలోని ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డి టీ మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్డిటీ మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన సీడీపీఓ శాంతలక్ష్మి మాట్లాడుతూ ఆడ పిల్లలు బాగా చదువుకోవాలని, మంచి మంచి విటమిన్స్ గల ఆహారపదార్థాలనుతీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఉంటూ ఆత్మస్థైర్యంతో ముందుకువెళ్ళాలన్నారు. తల్లి తండ్రులు తమ బిడ్డలకు చిన్న వయసులోనే వివాహాలు చేయడంవల్ల అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా వత్తిడికి గురి కావడంతోపాటుప్రసవసమయంలో తల్లి బిడ్డలు ప్రాణాలు కోల్పోతారన్నారు.ఆడబిడ్డకు18 సంవత్సరాలు, మగబిడ్డకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహ ప్రయత్నాలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తే మాత్రం అలాంటి వారిపట్ల అప్రమత్తమై వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1998,100,112లకు




ఫోన్ చేసి సమాచారం అందించాల్సిందిగా ఆమె వివరించారు.ఆర్డిటీ మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, అంగన్వాడీసూపర్వైజర్కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలువిజయలక్ష్మీ,ఇఓఆర్డి నాగముని, సచివాలయ సిబ్బంది నరేష్ బాబు, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, అంగన్వాడీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించడం... మహా పాపం..



**శ్రీ సత్యసాయి జిల్లా సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు మహా ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగించడం పై హిందూపురం పార్లమెంటు యమ్ పి.బి కే పార్ధసారథి ఖండించారు.కోట్లాదిమంది మహా ప్రసాదంగా స్వీకరించే తిరుపతి లడ్డు నాణ్యత విషయములో మాజీ సీఎం జగన్ చేయరాని అపచారం చేశారని, లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించడం మహా పాపం అని,ప్రపంచ ప్రఖ్యాతి చెందిన తిరుపతి దేవాలయాన్ని గత ప్రభుత్వం అపవిత్రం చేశారని విమర్శించారు. ఈ చర్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నానని,ప్రతి ఒక్కరూ ఖండించవలసిన అవసరం ఉందని,జగన్ చేసిన పాపానికి ఇప్పటికే మూల్యం చెల్లించారని, తిరుపతి ప్రసాదంలో జంతువుల కొవ్వు పదార్థాలు కలపడం చాలా దుర్మార్గమని,తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసిన బ్రహ్మణులు తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకాన్ని ఖండించారని, జగన్ తను చేసిన ఘోర తప్పిదాన్ని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు క్షమించరని, జగన్ రెడ్డి కోట్లాదిమంది స్వామివారి భక్తులు అగ్రహానికి గురికాక తప్పదని ఎంపీ.బి కే పార్ధసారథి హెచ్చరించారు.

# ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం : 100 రోజుల్లో మంచి ప్రభుత్వం

9వ వార్డు జనసేన పార్టీ చిన్నూరు కొండా దుర్గమ్మ



**ధర్మవరం,సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం, 100 రోజుల్లో మంచి ప్రభుత్వం అని పట్టణంలోని 9వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జి చిన్నూరు కొండా దుర్గమ్మ పేర్కొ న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే వై.సత్య కుమార్ యాదవ్, టి.డి.పి, జనసేననేతలుపరిటాల శ్రీరామ్,చిలకం మధు సూదన్ రెడ్డిల ఆదేశానుసారం 9వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చిన్నూరు కొండ దుర్గమ్మ ఆధ్వర్యంలోకరపత్రాల పంపిణీ జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి100 రోజులైన సందర్భంగా పట్టణములోని తొమ్మిదవ వార్డు లింగిశెట్టిపాలెం వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వమన్న స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలుసచివాలయాల సిబ్బంది కలసి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులుభగవాన్,సూర్యనారాయణ,చుక్కలూరు సుబ్రహ్మణ్యం,అడ్డగిరిగోపీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# శివానగర్‌లో ప్రజలకు సంక్షేమ పథకాల కరపత్రాలు

ఇళ్లకు ఇది మంచి ప్రభుత్వమన్న స్టిక్కర్లు

**ధర్మవరంసెప్టెంబర్21 మనంన్యూస్ :** సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్యరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్‌ల ఆదేశం మేరకు శనివారం పట్టణంలోని 5వ వార్డు శివానగర్ లో తెలుగుదేశం శ్రేణులు సచివాలయం సిబ్బంది తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్, ఐటీడీపీ ధర్మవరం శాఖ అధ్యక్షులు చెలిమి శివరాం, బూత్ కన్వీనర్ బాల మాలతి, మాదినేని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ వరద బాధితుల కోసం పెద్ద ఎత్తున విరాళాలు

ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపుతో ముందుకు వస్తున్న వ్యాపారులు



**అనంతపురం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం నగరానికి చెందిన పలువురు వ్యాపారులు విరాళాలు ఇస్తున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపుతో విరాళాలు ఇవ్వడానికి దాతలు ముందుకు వస్తున్నారు. శనివారం వైయస్సార్ కన్స్ట్రక్షన్స్ ఎండి శివారెడ్డి, 32వ డివిజన్ టిడిపినేత పతకమూరి రాంప్రసాద్ లు లక్ష రూపాయల విరాళం అందజేశారు.అలాగే ఆయిల్ మిల్లర్స్ అండ్ సీడ్ సప్లయర్స్ అసోసియేషన్ వారు మరో లక్ష రూపాయలు విరాళమిచ్చారు. వీరు ఎమ్మెల్యేదగ్గుపాటికిచెక్కులుఅందజేసారు.విరాళాలుఅందించినవారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు విరాళాలుఇవ్వడానికిముందుకు రావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువ

స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు - అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ఇటీవల ప్రకృతి వరద రూపంలో ఒక్కసారిగా విజృంభించడంతో విజయవాడ ప్రజానికం ముప్పు తిప్పలు పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎందరో మానవతా హృదయాలు ఒక్కసారిగా చలించిపోయి వారి వంతుగా విరాళాలు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇందులో భాగంగానే వరద బాధితులను ఆదుకునేందుకు రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలో ఉన్న ఆయా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పలువురు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3 లక్షల 39 వేల 617 ను చెక్కు రూపంలో శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులకు శుక్రవారం రాత్రి అందజేసినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని విరాళాలు అందజేసిన వారి వివరాలు ఇలా... శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (కనేకల్ క్రాస్) 1లక్ష రూపాయలు, అయోధ్య విద్యాలయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (కనేకల్) రూ.61 వేల 117, బాల మేధావి(కళ్యం )50 వేలు, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం( బొమ్మనహల్ )50 వేలు, అథవుల్లా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్( కనేకల్ )23 వేల 500, లిటిల్ ఏంజిల్స్( కనేకల్ )25 వేలు, వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (రాయదుర్గం )20 వేలు,క్రీసెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 10 వేల రూపాయలను వారి వారి శక్తి వంచన విరాళాలు వెల్లువ. ఈ మేరకు వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లను ఎమ్మెల్యే అభినందించి ధన్యవాదములు తెలిపినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల తాలూకా అధ్యక్షులు ఎం. వన్నూరు స్వామి, కనేకల్ రవికుమార్, ప్రభంజన్ రెడ్డి, శ్రీనివాసులు, అథావుల్లా, రామాంజనేయులు, అయూబ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్ 14 జూడో పోటీలకు చిగిచెర్ల విద్యార్థులు



**ధర్మవరం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** అనంతపురంలో జరిగిన ఉమ్మడి జిల్లా అండర్ 14జూడో పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మవరంమండలంచిగిచెర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు. యశ్వంత్ 35 కేజీల విభాగంలోనూ, విక్రాంత్ 40 కేజీల విభాగంలో, అఫ్జల్ మెహారాజ్ 50 కేజీల విభాగంలో, కావ్యశ్రీ 44 కేజీల పైబడిన విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, పి.డి.ప్రతాప రెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

# నల్లమాడ మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన

**నల్లమాడ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** టీడీపీ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలో ఆదివారం నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా ఉదయం 10 గంటలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జన సేన ,బిజెపి నాయకులు హాజరుకానున్నారు. దయచేసి ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరుకావాలని మనవి.

# వరద బాధితుల ఆర్థిక చేయూత

శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



**అమడగూరు సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల కేంద్రం లోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఎటువంటి విరాళాలు లేకుండా సొంతంగా రూ.7500 నగదును ఆమడ గూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో శనివారం డిడి తీసి విజయవాడ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎం రిలీఫ్ ఫండ్)కు నగదును పంపినట్లు కరస్పాండెంట్ బి. విజయమ్మ ,మంజునాథ తెలిపారు. వరద బాధితుల కోసం తమ వంతు సహకారం అందించిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.


# పలు క్రీడల్లో ప్రతిభను కనబరిచిన కేజీబీవీ విద్యార్థులు

**డి. హిరేహాల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలా పురం గ్రామంలోని ఉన్నత పాఠశాల యందు శనివారం జరిగిన ఎస్ జి ఫ్ క్రీడల పోటీల్లో కేజీబీవీ విద్యార్థులు పలు క్రీడల్లో పాల్గొని ప్రతిభని చాటారు. ఈ నేపథ్యంలో ఆ పాఠశాల నుండి మొత్తం 10 మంది విద్యార్థులు పలు క్రీడాల్లో ప్రతిభను కనబరిచారు. ప్రతిభ పొందిన వారిలో హై జంప్ శ్రీలత షాట్ పుట్ మానస 200 మీటర్స్ పరుగు పందెంలో అనిత సిక్స్ హండ్రెడ్ పరుగు పందెంలో పల్లవి దివ్య 100 మీటర్ల పరుగు పందెంలో దీక్ష అన్విత షాట్ పుట్ పవిత్ర గంగ లాంగ్ జంప్ అన్విత హై జంప్ మేఘన వాలీబాల్ అండర్ 14 నలుగు విద్యార్థులు ఎంపికైనట్లు వాలీబాల్ అండర్ 17 ఐదు మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.



# మహాకవి, ప్రజాకవి...మానవతామూర్తి మన గురజాడ...

**ఆధునిక స్త్రీకి గురజాడ అప్పారావు ప్రతినిధి - మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా సామాజిక విప్లవమూర్తి గురజాడ గురించి మనంలో మీకోసం...**



**గోరంట్ల సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మంచికో చెడుకోగానీ... 'గురజాడ' అంటే 'కన్యాశుల్కం' నాటకమేనన్న అవగాహన ఒకటి తెలుగు సాహిత్యంలో బాగా వ్యాపించింది.నిర్దిష్టమైన ఒక చారిత్రక దశలోని ఒక వర్గపు జీవితాన్ని నిశితమైన విమర్శతో, విశాలమైన కాన్వాస్‌పై చిత్రించిన రచనగా 'కన్యాశుల్కం' కన్యాశుల్కం ప్రాచుర్యం పొందింది.పొందింది.అంతటి ప్రాచుర్యం పొందిన కన్యాశుల్కం రచించిన మహాకవి గురజాడ....గురించి మనం లో చిన్న కథనం మీకోసం...మనిషిని ప్రేమించడమే తన మతంగా చెప్పుకున్న మానవతామూర్తి గురజాడ అప్పారావు. ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం స్త్రీ కన్నీటి గాధలకు హేతువులు అంటూ 140 ఏళ్ల క్రితమే స్త్రీ స్వేచ్ఛ గురించి ఆలోచించిన దార్శనికుడు గురజాడ అప్పారావు. బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు ప్రీతి కూర్చునో - వాడె ధన్యుడు అంటూ మానవత్వాన్ని వినిపించినా, కలిసి మెసగిన యంత మాత్రనె, కలుగబోదీ యైకమత్యముబీ మాల మాదిగ కన్నె నెవతెనొ మరులుకొన రాదో అంటూ కులాంతర సమాజాన్ని ఆకాంక్షించినా, మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటె నిలిచి వెలుగును అంటూ అభ్యుదయాన్ని కలగన్నా, మలిన దేహుల మాలలనుచును, మలిన చిత్తుల కధిక కులముల అంటూ వర్ణ ధర్మాన్ని నిరసించినా, అవన్నీ గురజాడ అప్పారావు అభ్యుదయ దృక్పథానికి, తాత్విక ధోరణికి నిదర్శనాలు. కుల వివక్ష, మత వైషమ్యాలు, మూఢ నమ్మకాలు, స్త్రీ విద్య, బాల్య వివాహాలు, వితంతు వివాహాలు, వేశ్యా వృత్తి... ఒకటేమిటి, నాటి సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలన్నిటినీ పారద్రోలేందుకు విప్లవాత్మ కభావాలతో, సమాజ పునర్నిర్మా ణాన్ని ఆకాంక్షిస్తూ కవిత్వాన్ని వినిపించిన గుంజాడ.. మహాకవి, ప్రజాకవి.సుమారు 180 ఏళ్ల క్రితం.. మద్రాసు ప్రెసిడెన్సీ పరిపాలనలో తెలుగు ప్రాంతం కొనసాగుతున్న రోజులవి. నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు, బాల్యవివాహాలు, వర్ణవివక్ష, మూఢన మ్మకాల వంటి సామాజిక రుగ్మతలు సమాజాన్ని పీడిస్తున్న కాలం అది. సమాజ పునర్నిర్మాణాన్ని ఆకాంక్షించిన ఆనాటి తెలుగు మేధావులు కొందరు సంఘ సంస్కరణోద్యమాన్ని చేపట్టారు. కందుకూరి వీరేశలింగం పంతులు, సామినేని ముద్దు నరసింహనాయుడు వంటి తొలితరం ఆధునిక సాహిత్య వైతాళికులు సమాజ హితాన్ని కోరుతూ రచనలు చేశారు. బ్రిటిష్ పరిపాలన కారణంగా ఇంగ్లీషు చదువుకు అవకాశం కలగడంతో నాటి మేధావులు పాశ్చాత్య తత్వాన్ని, సంస్కృతిని, సాహిత్యాన్ని అధ్యయనం చేసి ముందడుగు వేశారు. ఇలాంటి నేపథ్యంలో 1862 సెప్టెంబర్ 21న విశాఖ జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో గురజాడ అప్పారావు జన్మించారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గురజాడకు సహ విద్యార్థి, మంచి మిత్రుడు. 1882 – 84లో గురజాడ యఫ్. ఏ. పూర్తి చేసారు. అదే ఏడాది విజయనగరం మహారాజా కాలేజీ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా చేరారు. ఆ తరువాత ఉపాధ్యాయ వృత్తి నుంచి ఇంగ్లీషు లెక్చరర్‌గా చేరి కొద్ది కాలంలోనే విజయనగర సం స్థానంలో ఎన్నో బాధ్యతలు చేపట్టారు. 1913లో మద్రాసు విశ్వవిద్యాలయంలో ఫెలో పదవిని చేపట్టి విశ్వవిద్యాలయాలు - సంస్కృత మాతృ భాషలు అనే నివేదిక సమ ర్పించారు. 1883 లోనే గురజాడ సారంగధర అనే ఇంగ్లీషు కావ్యాన్ని రచించాడు. 1897లో కన్యాశుల్కం నాటకం ముద్రించి ఆనంద గజపతికి అంకితమిచ్చారు. 1906లో కొండుభట్టీయం నాటకం, 1907లో నీలగిరి పాటలు,1909 లో కన్యాశుల్కం రెండవ కూర్పు,1910లో ముత్యాలసరాలు,1911లో లవణరాజుకల, 1912లో కన్యక రచించి ప్రచురించారు. ఆయన ఒక్కొ రచన.. ఒక సమస్య ఆకులందున అణిగిమణిగీ కవిత కోయిల పలకవలెనోయ్ అంటూ ప్రజల కోసం, ప్రజల భాషలోనే రాయాలని తలచిన సామాజిక విప్లవమూర్తి గురజాడ అప్పారావు. వ్యాకరణ యుక్తమైన భాషలో ఉండాలని చెప్పిన విజ్ఞాన చంద్రిక సంపాదక వర్గానికి, నాది ప్రజల ఉద్యమం దాన్ని ఎవర్ని సంతోష పెట్టడానికి వదులుకోను అని ఖండితంగా చెప్పిన ధీరుడు గురజాడ. ఆయన రచనలన్నీ వేటికవే ఆణిముత్యాలు. గురజాడ రచనలన్నీ నష్టమైపోయి ఒక్క దేశభక్తి గీతం మిగిలినా చాలు, అతడు ప్రపంచ కవులలో ఒక్కడుగా లెక్కించదగిన మహాకవి అని రుజువు కావడానికి అన్నారు శ్రీశ్రీ. ఒక్కో రచన ఒక్కో సమస్యను చర్చిస్తుంది. ముత్యాలసరాల ఛందస్సులో ఉన్న లవణరాజుకల వర్ణవ్యవస్థను ప్రశ్నిస్తుంది. లవణుడుఅనేరాజు స్వప్నలోకంలో విహరిస్తూ



ఓ అడవిలోకి వెళ్లాడు. ఆ చిట్టడవిలో నల్లగా ఉండే మాల యువతి ఎదురు పడుతుంది. అనుకోకుండా వారి వివాహం జరిగి రాజు కూడా తన కులాన్ని పోగొట్టుకుంటాడు. ఆ తరువాత జరిగిన సంఘటనలు ఎంతో హృద్యంగా లవణరాజు కల రచన కొనసాగుతుంది. కాసులు, కన్యక, పూర్ణమ్మ, దేశభక్తి మొదలైన గేయాలు చిరస్మరణీయాలు. ప్రాచీన కవుల్లో వేమన అటువంటివారు.. మళ్లీఈనాడు గురజాడఅప్పారావు అలాంటి వారు అన్నారు శ్రీశ్రీ.. తెలుగు ప్రజల స్ఫూర్తి పథంలో అప్పారావు ఎల్లప్పుడూ జీవిస్తాడు. చనిపోయినప్పటికీ అతను జీవిస్తున్నాడు

# ప్రజల భవిష్యత్తు కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు

**పరిపాలన అనుభవం లేని వ్యక్తి జగన్ ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం - పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**ఓడి చెరువు, సెప్టెంబర్ 21,మనం న్యూస్:** ప్రజల భవిష్యత్తు కోసం పనిచేసే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలం తుమ్మల కుంట్ల పల్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజర య్యారు .అక్కడే పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమం ను ఉద్దేశించి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. పరిపాలన అనుభవం ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ప్రజా పాలన ఏ విధంగా ఉంటుందో ఈ 100 రోజుల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన నిదర్శనం అన్నారు. పరిపాలన అనుభవం లేని జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలను సర్వనాశనం చేశాడని పేర్కొన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు మెగా డీఎస్సీ ప్రకటన చేసినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం మొట్ట మొదటిగా రాగానే సామాజిక పింఛన్లు రూ.3000 నుంచి ఒకే సారి రూ.4000 లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆందోళన చెందుతున్న వాటిలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారనీ తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా కాపాడుతూ 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. పుట్టపర్తిలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు. వెనుకబడిన సత్యసాయి జిల్లా లో కియా వంటి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమ రావడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పుణ్యమే అన్నారు.అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమడ గూరు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని, ఇందులో 1 కోటి మంజూరు చెసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గ్రామానికి శ్మశానం ,త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**వెంకన్న స్వామి లడ్డు కల్తీ చేయడం అప్రజాస్వామికం : అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డు లో నెయ్యి కల్తీ చేయడం అత్యంత ప్రజాస్వామ్యకమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వ్యక్తులపై తీవ్రమైన శిక్షలు అమలు చేయాలని కోరారు.జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల కోట్లాది మంది ప్రజల ఆస్తులను కొల్లగొట్టడానికి అప్పటి వైసిపి ప్రభుత్వం పథకం పన్నితే ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో జగన్ కు బాగా బుద్ధి చెప్పారని తెలిపారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్ల లో సాగిందని అన్నారు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని ప్లాన్ వేశాడు. అది ఎన్నికల్లో పూర్తిగా బెడిసి కొట్టి ప్రజలు వైసిపి నీ తరిమి కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మాజీ మంత్రి కోరారు. ఓడి చెరువు మండలానికి 3 కోట్లు నిధులు మంజూరు కాగా అందులో ప్రస్తుతం కోటి రూపాయలు మంజూరు అయ్యింది. ఇందులో తుమ్మల కుంట్లపల్లి పంచాయతీ కి మంజూరైన రూ.14 లక్షలతో సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి ,టీడీపీ మండల కన్వీనర్ జయ చంద్ర,,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, అధికారులు ,టీడీపీ లాయర్ రాజశేఖర్ ,జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్ , టీడీపీ నాయకులు కాలే నాయక్ , బిజెపి నాయకులు ఎంపిడిఓ ,ఇతర అధికారులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఘన నివాళులర్పించిన హమాలీ యూనియన్ సభ్యులు

**బొమ్మనహాల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో హమాలి యూనియన్ కార్యాలయం వద్ద సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పెద్దయ్య రాము ఓబులేసు ఆధ్వర్యంలో సీతారం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి పార్లమెంటులో ఎనలేని సేవ చేసి కార్మికులకు కర్షకులకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు మేలు జరిగేలా సేవలు చేసిన ఘనత ఏ చూరికే దక్కుతుందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో జన్మించి ఢిల్లీలో లాభట్ల పొంది అక్కడి నుండి రెండుసార్లు రాజ్యసభకు ఎంపికై పలు సమస్యలపై కీలకపాత్ర వహించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య సజీవంగా లేకపోయినా పేదల హృదయాల్లో గూడు కట్టుకున్న మహనీయుడని గుర్తు చేశారు. రాజకీయ జీవితం ప్రారంభం నుండి ఆఖరి ఘడియ వరకు సిపిఎం పార్టీ తరఫున ఎందరకు ఆదర్శంగా నిలిచిన మహనీయులకు నివాళు లర్పించారు. ఈ మేరకు విప్లవం వర్ధిల్లాలి విప్లవం వర్ధిల్లాలనే నినాదాలు పలుకుతూ విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షురాలు నాగమణి, బొమ్మనహాల్ సిఐటియు మండల కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## వరదల్లో మృతిచెందినవారికి ఆత్మలకు శాంతించాలని మౌనం పాటించారు




**సింగనమలసెప్టెంబర్21 మనంన్యూస్ :** శింగనమల మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హరిత దివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. మోహన్ నాయక్ విద్యార్థినిలతో కలిసి వదరల్లో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతికలగాలని మౌనం పాటించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ వరదల్లో నిరాశ్రులైన వారికి ఇళ్ళు నిత్యావసర వస్తువులు, సర్టిఫికెట్స్ వెంటనే అందేలా చర్యలుతీసుకొని అందించాలి మృతి చెంది కుంటుంబాలకు ఒక్కొక్కకుంటుంబానికి 10లక్షలు ఇవ్వాలిని డిమాండ్ చేశారుప్రభుత్వం వేంటనే దివ్యాంగులకు, వృద్ధులకు, అవసరమైన సౌకర్యాలు అందించాలని ముఖ్యంగా ఆరోగ్య శ్రీ కార్డు వర్తించేలా చర్యలుతీసుకోవాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతులు కుంటుంబాలకు 10లక్షలు పరిహారం అందించివారినిఆదుకోవాలనికోరారుకార్యక్రమంలోచంద్రకళ,మౌనిక, గౌతమి బాయి,కవితబాయి,రేష్మామంజులరమదేవి, అంజలమ్మ సాలమ్మ, పాల్లోన్నారు

## వంద రోజుల పాలనపై ఇంటింటా ప్రచారం



**రాప్తాడు, సెప్టెంబర్ 21, మనంన్యూస్:** రాప్తాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ డి ఏ ప్రభుత్వం వంద రోజులు పాలనపై మండలంలో లోని పల్లెల్లో ఇంటింటా పర్యటించి 100 రోజుల పాలనపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాప్తాడు మండలం ఎం బండమీద పల్లి, గాండ్లపర్తి , గొంది రెడ్డిపల్లి గ్రామపంచాయతీ లలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో 100 రోజులు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ మంచి ప్రభుత్వం ఉద్దేశాన్ని ప్రజలకు వివరిస్తూ, సీసీ రోడ్ల, గోకులం షెడ్లు భూమి పూజ, మామిడి, చీని చెట్లు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం, హంద్రీ నీవ కాలువ కంపచెట్లు తొలగించి చెరువులకు నీరు, తాగునీటి అవసరాలకు బోర్లు వేసి పైపులైన్ చేయుట, తెదేపా నాయకుడు గస్తీ శంకరప్ప అనారోగ్యంతో నడవలేని పరిస్థితుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకొని ధర్మవరపు మురళి సూచనలతో గ్రామ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి పెద్ద ఎత్తున అధికారులు, తెదేప నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పచ్చదనం పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** పచ్చదనం పరిశుభ్రత తోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుంది అని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున అన్నారు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో బాగంగా కళాశాలలో పిచ్చి మొక్కలు చెత్తను తొలగించడం జరిగింది ప్రతి ఒక్కరు విధిగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మంచి ఆరోగ్యకరమైన పర్యావరణానికి కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్నాథ్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ బాబు వాలెంటీర్స్ పాల్గొన్నారు.




# కదిరిలో వైసిపి నాయకుడి మగ్బూల్‌పై చీటింగ్ కేసు



- కడప జిల్లా పులివెందులకు చెందిన రమణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన కదిరి పట్టణ సీఐ నారాయణరెడ్డి

**కదిరి సెప్టెంబర్ 21 మనంన్యూస్:** కదిరి వైసిపి నాయకుడు సాధారణ ఎన్నికల్లో కదిరి నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ పై చీటింగ్, ఫోర్జరీ, పత్రాల మార్పిడి కింద కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ నాయకుడు మగ్బూల్ తో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. కడప జిల్లా పులివెందులకు చెందిన రమణారెడ్డి 2005లో కదిరిలో చర్చి స్థలాన్ని మరో ఐదుగురితో కలిసి 20 లక్షల రూపాయలకు కొనుగోలు చేశారు. చర్చి వారికి అడ్వాన్స్‌గా 18 లక్షల రూపాయలు చెల్లించి అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ తర్వాత స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించేందుకు చర్చి వారు నిరాకరించారు. దీంతో కొనుగోలుదారులు అనంతపురం కోర్టును ఆశ్రయించారు విచారించిన కోర్టు కొనుగోలు దారులకు 2007లో అనంతపురం రిజిస్టర్ కార్యాలయంలో స్థలం రిజిస్టర్ చేయించి ఇచ్చింది. అయితే రమణారెడ్డికి తెలియకుండా మిగిలిన ఐదుగురుఆ స్థలాన్ని ఇతరులకు అమ్మేశారు. కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మక్బుల్ అహ్మద్ కు అన్ని విషయాలు తెలిసినప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ కు సాక్షులుగా సంతకాలు చేశారు. దీంతో బాధితులు రమణారెడ్డి తన భాగస్వాములుగా ఉన్న వారితో పాటు వైసీపీ నాయకుడు మక్బుల్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు దీనిపై కేసు నమోదు చేశామని పూర్తిస్థాయిలో విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

# ఓడి చెరువులో వరద బాధితులకు కోసం విరాళాలు వెల్లువ

- 4వ తరగతి విద్యార్థి చందన స్పందనతో కదిలిన టీడీపీ తమ్ముళ్లు - రూ.5లక్షల రూపాయల విరాళాల నగదును పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి అందజేత



**ఓడి చెరువు,సెప్టెంబర్ 21, మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న స్ఫూర్తితో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపుతో ఓడి చెరువు మండల తెలుగు తమ్ముళ్లు లో ఒక్కసారిగా కదలిక వచ్చింది. దీనికి మద్దతుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 4 వతరగతి విద్యార్థి చందన రూ.2000 విరాళాం ఇవ్వడంతో దీనికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆ చిన్నారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునివ్వడం తో ప్రజలు ఒక్కసారిగా వరద బాధితులను ఆదుకోవడానికి అనేక మంది ముందుకు కదిలిలారు. ఓడి చెరువు మండలం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే,ఎంపీ, మాజీ మంత్రి పిలుపు మేరకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విరాళాలు అందించడానికి స్పందించి సుమారు 5లక్షల రూపాయల నగదును విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతికి అందించారు.విరాళాలు అందించిన దాతలు ...మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర :25000,తంగేడు కుంట శ్రీనివాసులు ,శేఖర్ లు రూ.50వేలు, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలే నాయక్ :25,000,బోరు రమణ:50,000ఓడి చెరువు మండల డీలర్స్ అసోషియేషన్ :1,000,00 కొండక మార్ల పంచాయతీ గ్రామస్తులు అందించిన నగదు జాకీర్ ఆధ్వర్యంలో 45000 మాజీ మంత్రికి అందజేతమాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి రూ.10000 తుమ్మల మహబూబ్ బాషా 10000,జౌళి బాబా రూ.10000 బోడెద్దుల పల్లి సోము,10000నల్లగుట్లపల్లి శ్రీనివాస్ నాయక్ రూ.10000 లాయర్ గౌతం 10000 బోయపల్లి శివారెడ్డి10000చౌట కిష్టప్ప (తంగేడుకుంట)10000శివ శంకర్ రెడ్డి (వంచిరెడ్డి పల్లి)10000డాక్టర్ జాకీర్ కొండక మార్ల 10000సున్నం పల్లి రంగారెడ్డి10000బొడ్డు జయన్న 5000ఎద్దుల



నరసింహా రెడ్డి 5000(మండల మాజీవైస్ ఎంపిపి )మాజీ సర్పంచ్ రామాంజీనాయక్ (తిప్పేపల్లి)5000సునీల్ (ఒడిసి)5000శ్రీరాములు (క్రాసింగ్) 5000 నరసింహ నాయుడు5000షబ్బీర్(సప్లయర్)5000టీడీపీమాజీ కన్వీనర్ రాజారెడ్డి5000భాస్కర్ (తిప్పేపల్లి) 5000నిజాం (ఒడిసి) 5000 బాలు(తంగేడు కుంట)5000శ్రీనివాసులు(మిడ్డెమిల్స్)5000కంచి సురేష్ (మామిల్లకుంట్ల పల్లి)5000చంద్రశేఖరరెడ్డి మనం పాత్రికేయుడు (వంచిరెడ్డీ పల్లి)5000శ్రీనివాసులు (ఒడిసి స్కూల్ కమిటీ చైర్మన్)5000శివారెడ్డి (డబురువారిపల్లి)5000 బాబాసుపల్లి రామంజి 3000 లక్ష్మీనరసు 2000 గోవింద్ రెడ్డి 2000 మస్తానమ్మ 2000 అఖిల 3000 చందన 2000 లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి అందజేశారు.

## తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డులో కల్తీకి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని అరెస్ట్ చేసి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి - శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

**బుక్కపట్నం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డులో కల్తీకి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని అరెస్ట్ చేసి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ డిమాండ్ చేశారు. శనివారం పుట్టపర్తి నియోజక వర్గంలోని బుక్కపట్నం మండలకేంద్రంలోస్థానికఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మండలం టిడిపి కన్వీనర్ మల్రెడ్డి ఆధ్వర్యంలో బుక్కపట్నం తేరు కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డులో కల్తీ జరగడంతో



కోట్లమంది భక్తుల మనోభా వాలు దెబ్బతిన్నాయని,కల్తీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని,మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని అరెస్ట్ చేసి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ బాలు మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా, షామీర్ ,టిడిపి నాయకులు మంజునాథ్, సుధీర్, గంగాధర్,రామకృష్ణ,అక్కులప్ప ,కుమార్, సామకోటిఈశ్వరయ్య, శ్రీనివాసులు, జయరాములు, కిష్ట, కిష్టయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

### నూరు రోజులు పండుగను వైభవంగా జరిపిన మండల టిడిపి నాయకులు - పాల్గొన్న మండల అధికారులు, స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు






**తనకల్లు, సెప్టెంబర్ 21( మనంన్యూస్):** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో టిడిపి ప్రభుత్వం ఏర్పడి నూరు రోజులు ఆయన సందర్భంగా ప్రజలకు సేవ చేస్తున్న విధానాన్ని గుర్తు చేస్తూ అన్ని గ్రామాలలో కార్యకర్తలతో మమేకమై వివరాలు తెలిపి శనివారం ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో అధికారం రాగానే మ్యానిఫెస్టోలో చెప్పినటువంటి మొట్టమొదటి పథకం పెన్షన్ 4000 రూపాయలు పెంచుతామని చెప్పి దాన్ని అమలు దిశగా ఒకటో తారీకు రోజునే ప్రతి ఇంటి లబ్దిదారుని దగ్గరికి చేరవేస్తున్నట్లు, అదేవిధంగా పేద ప్రజల కోసం గుప్పెడు కూటు కోసం అప్పటి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు ఐదు రూపాయలకే దాన్యమైన భోజనం ఇస్తున్నప్పుడు, మునుపటి జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా అన్నా క్యాంటీన్లను రద్దుపరిచారని మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారం రాగానే మళ్లీ పునః ప్రారంభం చేసి పేద ప్రజల కోసం పాటుపడుతున్నామని, అదేవిధంగా జగన్ ప్రభుత్వంభూ చట్టాన్ని అమలు చేసిఅమాయక ప్రజలను మోసం చేస్తూభూ రికార్డులు తారుమారు చేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి సంఘటన తెలియజేసుకుని, వాటన్నింటిని శులంకశంగా పరిశీలించిన తర్వాతఅంతాఅయోమయంగాఉందనితెలుసుకున్న టిడిపి ప్రభుత్వం అధికారం రాగానే శాశ్వత భూ రద్దు చట్టాన్ని అమలు చేస్తూజీవోను విడుదల చేసామని, త్వరలో ఎటువంటి ఆర్భాటాలు లేకుండా భూమి ఉన్నవారికి పాస్ బుక్ సిద్ధాంతాన్నితూచాతప్పకుండాపాటిస్తామనిఈసందర్భంగాగ్రామ స్థాయి నాయకులు తెలియజేశారు.అన్నిగ్రామాలసచివాలయపంచాయతీ కార్య దర్శు లు, అన్ని మండలాల టిడిపి నేతలు కార్యకర్తలు అంగరంగ వైభవంగా పాల్గొన్నారు.

# పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకోం.. వైసిపి

### మాజీ ఎమ్మెల్యే అనంతకు దేశం ఎమ్మెల్యే దగ్గుపాటి వార్నింగ్



**అనంతపురం సెప్టెంబర్21మనంన్యూస్ ప్రతినిధి :** తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గురించి ఇష్టారాజ్యాంగ మాట్లాడడం, సీఎం చంద్రబాబు నాయుడును విమర్శించడం సహించరానిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. శనివారం నగరంలోని 41 డివిజన్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేనిది వంద రోజుల్లోనే తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.తిరుమల లడ్డూ తయారీకి పశువుల కొవ్వుతో చేసిన ఆయిల్ వాడారన్నడానికి తగిన ఆధారాలు ఉన్నాయన్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో పవిత్రమైన తిరుమలలో కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఇటువంటి లడ్డులతో అపవిత్రం చేశారన్నారు.హిందువుల మనోభావాలను దెబ్బతీశారన్నారు.దీనికి మాజీ సీఎం వైసిపి నేత జగన్ శిక్ష అనుభవిస్తారన్నారు. జరిగిన అపచారాన్ని బయట పెట్టినందుకు వైసిపి వారు ఇష్టారాజ్యాంగా, పిచ్చి పిచ్చిగా ప్రేలాపనలు చేస్తున్నారన్నారు.జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తమ తెలుగు దేశం కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు, పిచ్చి మాటలు అర్థం లేనివన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరుగలేదన్నారు. తమ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో యిచ్చిన హామీలన్నీ నెరవేరుతున్నాయన్నారు.వీటిని గమనించకుండా ఇష్టారాజ్యాంగ మాట్లాడడం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి తగదన్నారు. వైసిపి హయాంలో మద్యపాన నిషేధమని చెప్పి వేల కోట్లు గడించారన్నారు.నాసిరకం మద్యంతో వేలాదిమంది ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. వందలాది మంది చావులకు కారణమయ్యార న్నారు. తమ కూటమి ప్రభుత్వం తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందిస్తుందన్నారు.కనుక మాట్లాడేటప్పుడు అలోచించి జాగ్రత్తగా మాట్లాడాలన్నారు. ఇష్టారాజ్యాంగ మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్పగలరని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.



# కమ్మ వారిపల్లి, మందల పల్లి పులేరు గ్రామ పంచాయతీ గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





**గోరంట్ల సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వ ప్రజా పరిపాలన 100 రోజులు పూర్తయిన శుభ తరుణంలో శనివారం గోరంట్ల మండలపరిధిలో లిరాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వ ప్రజా పరిపాలన 100 రోజులు పూర్త యిన శుభ తరుణంలో శనివారం గోరంట్ల మండలంలోని కమ్మ వారిపల్లి,మందల పల్లిపంచాయతీ లోని గ్రామాలలోమరియు పులేరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆయా గ్రామాలలోని స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. స్థానిక నాయకులు “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమంలోభాగంగా ఇంటింటికీ వెళ్లి.. ప్రజలకు కరపత్రాలను, స్టిక్కర్లను అందజేసి, ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు తెలియ జేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది కూటమి ప్రభుత్వనికి సాధ్యమని,నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న,16, 437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల,అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారని,లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్. నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ఉచిత ఇసుక విధానం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని,మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరుచేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతి కి నిధులు మంజూరు చేసి పంచాయితీ లను ఆదుకొన్నారని, తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది,అలాగే తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ పట్టాభిరామయ్య. సోమ శేఖర్. కృష్ణరెడ్డి. రంగప్ప. జనసేన నాయకులు ఉమ్మడి అనంతరం జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. మండల నాయకులు రాఘవేంద్ర నాగేంద్ర, నరేష్, కిషోర్ రాయల్, వెంకటరమణప్ప, చంద్ర రెడ్డి, లక్ష్మి నరసప్ప,డిష్ శీన, గంగాధర్,మందల పల్లి పంచాయితీ టిడిపి నాయకులు,సచివాలయసిబ్బంది టీడీపీ జనసేన నేతలు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఉత్సాహంగా ‘ఇది మంచి ప్రభుత్వం’

### వందరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలు ఇంటింటికి



**రాయదుర్గం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరిం చుకుని ఇప్పటికే పట్టణంలోని పలు వార్డులలో స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుఇదిమంచి ప్రభుత్వం’ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ మేరకు వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు,అధికారుల తో కలిసి నేరుగాఎమ్మెల్యేకాలవసందర్శించిఇంటింటికిఅందజేశారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం రాయదుర్గం పట్టణంలోని 28 వార్డు ఇన్చార్జ్ పొరాలు ధనార్ధన, సచివాలయ అడ్మిన్ దివ్య, బిఎల్ఎలు, పొరాల గోవర్ధన్, ఫకీర్ జావీద్ తో కలిసి అవార్డులు విస్తృతంగా పర్యటించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టినపనులను,అమలుచేసినకార్యక్రమాలనుప్రజలకు వివరించి, కరపత్రాలను ఇంటింటికి అందించినట్టు ఆయన ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# పరిటాల శ్రీరామ్ జన్మదిన సందర్భంగా విందు



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు మండలంలోని మేడాపురం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల నందు ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్ జన్మదిన సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం ఏజెంట్ అనిల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు విందు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా లడ్డు, పెరుగన్నము, లెమన్ రైస్, పప్పు, తదితర వంటకాలతో విద్యార్థులకు విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కమిటీ చైర్మన్ బయన్న, పరిటాల శ్రీరామ్ యూత్ లీడర్స్ అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 21 మనంన్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నూరు రోజుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి మండలంలోని మేడాపురం, వెంకటంపల్లి,న్యామద్దల, నాగసముద్రం గ్రామాలలో ఆయా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు నూరు రోజుల ప్రజా ప్రభుత్వం గురించి ఇంటింటికి తిరుగుతూ సామాన్య ప్రజలకు వివరించారు. అలాగే ఎన్ డి ఏ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సహాయ సహకారాలు అందుతాయని ఇది ప్రజా ప్రభుత్వమని టిడిపి నాయకులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

